## రిపోర్టర్లు కావలెను

కడప జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు.. నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) మైదుకూరు,రాజంపేట, రైల్వే కోడూరు, బద్వేలు, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి మరియు పులివెందులకు రిపోర్టర్లు కావలెను.

కడప జిల్లా బ్యూరో
9866445574

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

## రిపోర్టర్లు కావలెను

నెల్లూరు జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) కందుకూరు,ఉదయగిరి, కావలి, కొవ్వూరు, నెల్లూరు మరియు నెల్లూరు రూరల్ రిపోర్టర్లు కావలెను.

నెల్లూరు జిల్లా బ్యూరో : 9000847121
స్టాఫ్ రిపోర్టర్ : 77802 03352

సంపుటి 7 | సంచిక 246 | కర్నూలు | ఆదివారం, 21 జనవరి 2024 | పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# రేపు 52 అడుగుల శ్రీ అభయ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన



- శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట

**మంత్రాలయం, జనవరి 20(శ్రీచక్ర) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో 52 అడుగుల ఏక శిల శ్రీ అభయ రాముల విగ్రహాన్ని శనివారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీ అభయ రాముని విగ్రహం ఏర్పాటు చేశారు. అయోధ్యలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం బాల రాముని విగ్రహం ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా అదే రోజు (సోమవారం) మంత్రాలయం సమీపంలోని మాధవరం రోడ్డులోని శ్రీ అభయాంజినేయ స్వామి విగ్రహానికి ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపనను పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ట్రస్టు సభ్యులు వెల్లడించారు. సోమవారం ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర నుంచి అశేష భక్త జనం, గ్రామస్తులు మధ్య భారీ ఊరేగింపు నిర్వహించి అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీ అభయ రాముల విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం అక్కడ అన్నదాన ప్రసాదాలను భక్త జనులకు శ్రీ రామ ట్రస్టు సభ్యులు అందజేస్తున్నారు.








# తమిళనాడులో ప్రధాని ఆలయ సందర్శన

## శ్రీరంగంలో గజరాజు ఆశీస్సులు తీసుకున్న మోడీ



**చెన్నై,జనవరి20(శ్రీచక్ర) :**

ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో పలు ఆలయాలను సందర్శించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ప్రధాని మోదీ పర్యటనలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జనవరి 22న అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు తిరుచిరాపల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆశీర్వాదానికి వచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆండాళ్ అనే గజరాజుకి ప్రధాని మేత తినిపించారు. అనంతరం గజరాజు ప్రధానిని ఆశీర్వదించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని మోదీకి దేవుడి ఆశీర్వాదం లభించిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని కంబరామాయణం శ్లోకాలను విన్నారు. అనంతరం రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# 22న పుదుచ్చేరిలో సెలవు ప్రకటన

పుదుచ్చేరి, జనవరి20 (శ్రీచక్ర) : అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఈ నెల 22న పుదుచ్చేరికి సెలవు ప్రకటిస్తూ సీఎం ఎన్.రంగస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు మధ్యాహ్నం 2.30 గంటల వరకు సెలవు ప్రకటించింది. అలాగే, మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర బీజేపీ నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వాలు 22వ తేది సెలవురోజుగా ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, సీఎం కూడా రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని టీవీ ఛానళ్లలో వీక్షించేలా రాష్ట్ర ప్రజలకు అవకాశం కల్పిసూ సెలవు దినంగా ప్రకటించారు.

# అయోధ్యకు కానుకల వెల్లువ

- అఫ్గాన్ కుబా నది నుంచి నీరు
- కాశ్మీర్ నుంచి కుంకుమపువ్వు



**అయోధ్య, జనవరి20(శ్రీచక్ర) :**

అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సమయం దగ్గర పడుతున్న తరుణంలో... రామ మందిరానికి కానుకలు వెల్లువెత్తుతున్నాయి. పొరుగదేశం ఆఫ్ఘనిస్థాన్ నుంచి అయోధ్యకు ఒక ప్రత్యేకమైన కానుకను పంపించారు. ఈ విషయాన్ని విశ్వహిందూ పరిషత్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో ప్రవహించే కుబా నదిలోని నీటిని పంపించారని... ఆ నీటిని కానుకగా స్వీకరించామని తెలిపారు. శ్రీరాముడి అభిషేకం కోసం ఈ నీటిని పంపించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కూడా ప్రత్యేక కానుక వచ్చిందని అలోక్ కుమార్ చెప్పారు. కశ్మీర్ కు చెందిన ముస్లిం సోదరులు, సోదరీమణులు తనను కలిశారని... రామ మందిర నిర్మాణంపై ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన రెండు కిలోల స్వచ్ఛమైన కుంకుమను అందజేశారని అలోక్ కుమార్ చెప్పారు. మన మతాలు వేరైనా... మన పూర్వీకులు ఒకరేనని వారు అన్నారని తెలిపారు. తాము అత్యంత ఎక్కువ అభిమానించే పూర్వీకుల్లో రాముడు ఒకరని కశ్మీర్ నుంచి వచ్చిన వారు తనతో అన్నారని చెప్పారు. తమిళనాడుకు చెందిన చేనేత కార్మికులు ప్రత్యేకంగా తయారు చేసిన పట్టు వస్త్రాలను రామ మందిరానికి పంపించారని తెలిపారు. నేపాల్ నుంచి కూడా కానుకలు వచ్చాయని చెప్పారు. ఈ కానుకలన్నింటినీ తాను రామ జన్మభూమి ట్రస్ట్ కు అందజేస్తానని చెప్పారు. రాముడి కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కానుకలు వస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు. రాముడికి సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. రాముడి పూజలో తాను కూడా కూర్చుంటానని అలోక్ కుమార్ చెప్పారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

- ఉరవకొండలో విగ్రహావిష్కరణలో పురంధేశ్వరి

**అనంతపురం, జనవరి20(శ్రీచక్ర) :**




తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబెట్టారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాజకీయాలకు అతీతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పుకొచ్చారు. ఉరవకొండలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ సందర్భంగా ఉరవకొండలో బీజేపీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చిందే ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆ రోజుల్లో తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనే ఇవాల్టికీ అన్ని రాజకీయ పార్టీలు కొనసాగిస్తున్నాయన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ఇవాళ ఎన్టీఆర్ పేరు ఎత్తకుండా రాజకీయాలు మాట్లడలేని పరిస్థితి ఏర్పడిందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి పేర్కొన్నారు. కాగా.. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్.. టీడీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. విగ్రహావిష్కరణలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరికం తరిమేద్దాం..

- జగన్ పెద్ద తిమింగలం.
- కౌంట్ డౌన్ ఆరంభం...
- టిడిపి జనసేన ప్రభంజనం..
- దళిత ద్రోహి జగన్.. కూకటివేళ్లతో పెకిలించి వేద్దాం..
- బీసీ సబ్ ప్లాన్ తీసుకువస్తాం...
- ఇసుకాసురాలను వదలం....
- మండపేట సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు..

2



# పేదరికం తరిమేద్దాం..






- **జగన్ పెద్ద తిమింగలం.**
- **కౌంట్ డౌన్ ఆరంభం...**
- **టిడిపి జనసేన ప్రభంజనం..**
- **దళిత ద్రోహి జగన్.. కూకటివేళ్లతో పెకిలించి వేద్దాం..**
- **బీసీ సబ్ ప్లాన్ తీసుకువస్తాం...**
- **ఇసుకాసురాలను వదలం....**
- **మండపేట సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు..**

**మండపేట, జనవరి 20 (శ్రీచక్ర) :**

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద తిమింగలమని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రా కదలిరా మండపేట సభలో ఆయన ప్రసంగించారు. అవినీతిలో పెద్ద తిమింగలం జగన్ అయితే ఎమ్మెల్యేలు మంత్రులు చిన్న చిన్న తిమింగలాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల్లో చైతన్యం రావాలని తిరిగి టిడిపి అధికారం చేజిక్కించుకోవాలని కోరారు. సైకో జగన్ పోవాలని పేర్కొన్నారు. ఎవరు ఎక్కువ బూతులు తిడితే వారికే మంత్రులు పదవులు కట్టబెట్టే సాంప్రదాయాన్ని తాను ఎప్పటికీ చూడలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పి ఒక్క రాజధాని కూడా తీర్చిదిద్దాలేని జగన్ ఇంటి బాట పట్టే సమయం వచ్చిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో అపార్టుమెంట్లు పూర్తిచేసి లబ్ధిదారులందరికీ అందజేస్తామని పేర్కొన్నారు. బాలయోగి చిరకాల వాంఛ కోనసీమ రైల్వే లైన్ కు ఈ ఐదేళ్లలో ఒక ఇటుక కూడా వేయని పరిస్థితి ఉందన్నారు.తాము వస్తే కోనసీమ రైల్వే లైన్లు సాధిస్తామని గోదావరి నదిపై అవసరమైన బ్రిడ్జిలు నిర్మించి కాకినాడ నుంచి నరసాపురం నరసాపురం నుండి విజయవాడ వరకు రైల్వే లైన్ లను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. కొబ్బరి దింపు వలపు కార్మికులకు భీమా పథకాన్ని ప్రవేశపెడతామని ఈ సందర్భంగా చెప్పారు. ఎమ్మెల్యే టికెట్లను మారుస్తున్న జగన్ తీరును తప్పుపట్టారు. చిల్లర జగ్గిరెడ్డి, అనపర్తి రెడ్డి హెూల్సేల్ అవినీతి సామ్రాట్ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డిలను మార్చే దమ్ము ధైర్యం జగన్ కు లేదని సవాల్ చేశారు. ఎస్సీలు, బీసీలు సీట్లను మార్చి వారిని అవమానపరుస్తున్నాడని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జగన్ తిరిగే అధికారంలో వస్తే రాతియుగంలోకి ఏపీ వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలో వస్తే సువర్ణ యోగం వస్తుందని పేర్కొన్నారు. జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పుడున్న ఈ ప్రభంజనం చూసి గెలుస్తామని ఇంట్లో కూర్చోవద్దని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎక్కడికక్కడ టిడిపి జనసేన ప్రభంజనమే కనిపిస్తుందని చెప్పారు. సైకో పాలన పతనం ప్రారంభమైందని ఈసందర్భంగా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డకు 15 వందలు రూపాయలు ప్రతినెలా ఇస్తామన్నారు. కుటుంబ వికాసం పథకాన్ని జన్మభూమి పథకంలా అమలు చేస్తామని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన ఈ కుటుంబ వికాసం పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కోనసీమలో ఎమ్మెల్యేల పరిస్థితిని ఆయన దుయ్యబట్టారు. మండపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి తోట త్రిమూర్తులపై ధ్వజమెత్తారు. వాసన పసిగట్టి అధికారంలో ఏ పార్టీ వస్తే ఆ పార్టీలోకి జంపు జిలాని అని ఎద్దేవా చేశారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వాలిపోయే మనస్తత్వం అని విమర్శించారు. అరాచకాలు చేయడంలో అందవేసిన చెయ్యని దుయ్యబట్టారు. ఈ నియోజకవర్గంలోని ఇసుక ర్యాంపులు క్వారీలలో రు 500 కోట్లు పైగా అవినీతి చేసి దోచుకున్నాడని ఆరోపించారు. తిన్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు. అక్రమ మైనింగ్ రౌడీయిజం చేసి దళితులపై దౌర్జన్యాలకు పాల్పడిన ఘనత ఆయనదేని ఎద్దేవా చేశారు. ఒక కేసు పెడితే 100 కేసులు పెట్టగల సత్తా టిడిపి జనసేన కూటమికి ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యకర్తలను బెదిరించే ధోరణి మానుకోవాలని దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 43 ఏళ్లుగా తనకు ఈ ప్రాంతంతో అనుబంధం ఉందన్నారు. ప్రశాంతంగా ఉండే ఈ నియోజకవర్గంలో అలజడి సృష్టించే వారిని వదలమని హెచ్చరించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా వేగుళ్ళ జోగేశ్వరరావు ఇక్కడ గెలుపొందారని దానికి ప్రజల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రజాభిమానం పొందిన నేతగా జోగేశ్వరరావు తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని స్పష్టం చేశారు. జగన్ దళిత ద్రోహిగా పేర్కొన్నారు. పెత్తందారులను ఏమీ అనలేదని దళితుల నోరు ఎత్తకుండా కుట్రలు చేస్తాడని ఎద్దేవా చేశారు. ఎవరైనా నోరు మెదిగితే దాడులు కేసులు పెడతారని జగన్ పై మండిపడ్డారు. నాలుగున్నర ఏళ్ళ వ్యవధిలో ఆరువేలు పైచిలుకులు దళితులపై దాడులు జరిగాయన్నారు. 188 మంది దళితులు హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కోడి కత్తి శీనుకు తీవ్ర అన్యాయం జరిగిందని కోడి కత్తి డ్రామా ఆడారని ఆరోపించారు. బాబాయ్ని చంపిన వారిని ఊరేగిస్తూ దళిత డ్రైవర్ను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబును ఊరేగిస్తూ డోలు డెలివరీ ఇచ్చిన ఎమ్మెల్సీని గౌరవిస్తున్నారని విమర్శించారు. ఎన్ని విగ్రహాలు పెట్టిన జగన్ ను నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగే అన్యాయం చెప్పడానికి తాను వచ్చానని పేర్కొన్నారు. 12 జీవోలు దళితులకు అనుకూలంగా చేసినట్లు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఎన్టీఆర్ నేషనల్ ఫండ్ చైర్మన్ గా ఉండగానే భారతరత్న ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. బాలయోగికి పార్లమెంట్ స్పీకర్ గా ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్ గా అవకాశం ఇచ్చిన ఘనత టీడీపి కి దక్కుతుందన్నారు. కాకి రమేష్ వంటి ఐఏఎస్ అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేసింది తనేనని పేర్కొన్నారు. జగన్ 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేశారని




ఆరోపించారు. దళిత నిధులను పక్కదోవ పట్టించారని మండిపడ్డారు. ఎస్సీ పథకాలన్నీ రద్దు చేశారని విమర్శించారు. తాము దళితులు బీసీల రుణం తీర్చుకుంటామన్నారు. బీసీలకు ప్రత్యేకంగా సబ్ ప్లాన్ తీసుకువస్తామని పేర్కొన్నారు. తమ హయాంలో ఉన్న ఆదరణ చేనేత సబ్సిడీలు ఇప్పుడు లేవని పేర్కొన్నారు. ఇసుక రేట్లు అధికంగా పెంచేశారని తాము ఉచితంగా ఇచ్చే వాళ్ళమని తెలిపారు. ఇప్పుడు కొత్త రేట్లు అమల్లోకి తేచ్చారని ఈ రేట్లు దారిదోపిడిని మించి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు. ఎమ్మెల్యేలు మంత్రులు ఎస్సీ బీసీలనే మార్పు చేస్తారని అగ్రవర్ణాల జోలికి వెళ్లే దమ్ము ధైర్యం జగన్ కు లేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యే మంత్రులను బదిలీ చేస్తూ కొత్త సాంప్రదాయాన్ని తేచ్చారన్నారు. అది ఆయన పార్టీ వ్యవహారమని సీట్లు ఇష్టమొచ్చిన వారికి ఇచ్చుకోవచ్చున్నారు. కాగా ఊర్లో చెత్తను ఇంకో ఊరికి పంపితే బంగారం అవుతుందా అంటూ ప్రశ్నించారు. చెత్త డంపింగ్ యార్డ్ లో వెళ్లాలని సూచించారు. ఆ చత్తంతా తెచ్చి ప్రజలపై వేస్తామని చెప్తే ఊరుకోరని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లు ప్రజాభిప్రాయం తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యేలు ఏమి చేశారో ప్రజల్ని న్యాయనిర్ణేతలుగా ఉంచుతామని వారి అభీష్టం మేరకే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. కోనసీమలో ఏడు నియోజకవర్గాల్లోనూ టిడిపి జనసేన కూటమి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. కోనసీమ అందాలసీమని గోదావరి తీరం ఒకవైపు కొబ్బరి చెట్లు అందంగా ఉండే ప్రాంతం అని పేర్కొన్నారు. అతిధి మర్యాదలకు మారుపేరుగా పేర్కొన్నారు. కోనసీమలో అందులోని మండపేటలో డొక్కా సీతమ్మ జన్మించారని ఈ గడ్డలో పుట్టారని పేర్కొన్నారు. అన్నపూర్ణ డొక్కా సీతమ్మ రుణం తీర్చుకునేందుకు గన్నవరంలోని అక్విడెట్ కు ఆమె నామకరణ చేశామని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజల ఆతిథ్యం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. కాటన్ దొర చేసిన సేవలకు గాను ఊరురా విగ్రహాలు ఏర్పాటు చేసి ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. మంచి చేసిన వారిని గుండెల్లో పెట్టుకునే నైజం ఇక్కడి వారిదని పేర్కొన్నారు. ఇక్కడ ప్రసిద్ధి చెందిన తాపేశ్వరం కాజా, ఆత్రేయపురం పుతారేకు అంటూ పేర్కొంటూ ఇలాంటి పచ్చని సీమలో చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. ఏ కులం మతం ప్రాంతం ఇప్పుడు సుభిక్షంగా లేవని అందరిలో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ఐదేళ్ల వైసిపి విధ్వంస పాలన పోవాలని ప్రజలందరూ బలంగా కోరుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రావులపాలెం అనపర్తి తదితర ప్రాంతాల్లోని కాంట్రాక్టర్లు ఎంతో నష్టపోయారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం జనసేన అత్యధిక స్థానాల్లో గెలుపొంది ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయమని పునర్ఘటించారు. ఆక్వా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ఆయన వివరించారు.మండపేట గంజాయి కేంద్రంగా కొందరు మర్చివేశరని విమర్శించారు. బాధ్యత లేని ముఖ్యమంత్రి పాలనలో ఇలాంటి అరాచకాలు ఉన్నాయన్నారు. రైతులుకు ఆత్మహత్యలు శరణమయ్య పరిస్థితి కనిపిస్తుందన్నారు. మధ్య దళారుల రాజ్యమని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలు తుఫాన్తో రైతులు అతలాకుతలమైన ప్రభుత్వం పట్టించుకునే పాపానికి పోలేదని విమర్శించారు. గోదావరిలోని జిల్లాలో మేజర్, మైనర్ డ్రైన్ లు పంటకాలవలు మూసుకుపోయాయని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి ఆధునికరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.పోలవరం పూర్తయి ఉంటే ఉమ్మడి గోదావరి జిల్లాలో అదనంగా లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేయన్నారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణికి పోలవరం అడ్డం పడుతుందని పేర్కొన్నారు. ఆక్వారైతులు కుదేలయ్యారన్నారు. పౌల్ట్రీ రైతులు తలెత్తుకునే పరిస్థితి లేదని పేర్కొన్నారు. టిడిపి హయంలో ఆక్వా పౌల్ట్రీలను దేశంలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు చెప్పారు. జగన్ అన్న కాంటీన్ సంక్రాంతి కానుక క్రిస్మస్ కానుక రంజాన్ తోఫా చంద్రన్న బీమా ఇటువంటి సంక్షేమ పథకాలు అన్నిటిని అటకెక్కించారని విమర్శించారు. రైతులకు సబ్సిడీ లేదన్నారు. సుమారు 100 సంక్షేమ కార్యక్రమాలకు కోత పెట్టాడని ఆరోపించారు. సంపద సృష్టించకుండా రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకుంటున్నాడని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిరుపేదలను పేదరికం నుండి పైకి తీసుకువచ్చే విధానాన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మద్యం పాలసీలో మార్పులు తీసుకొస్తామని ఆయన వెల్లడించారు.

# పందుల గుంపుగా వస్తున్న ప్రతిపక్షాలు

- **రాష్ట్రాన్ని ముక్కలు చేసి..సంపదను దాచుకున్న బాబు**
- **నాన్‌లోకల్ పొలిటీషియనర్లు మనకు అవసరం లేదు**
- **విజయవాడలో చంద్రబాబుపై మంత్రి రోజా ఫైర్**

**విజయవాడ, జనవరి20(శ్రీచక్ర) :**

ప్రతిపక్షాలు పందులు వస్తున్నట్లు గుంపులుగా వస్తున్నాయని... ఆ దొంగలకు.. పందులకు బుద్ధి చెప్పాలంటూ మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. కళాకారులు కళారూపంలో ఆ పని చేయాలన్నారు. అందరం జగనన్న కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలను పందులతో పోలుస్తూ మంత్రి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు రాష్ట్రాన్ని ముక్కలు చేసి... అప్పులపాలు చేసి.. డబ్బులు హైదరబాద్‌లో దాచుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉండి చుట్టపు చూపుగా ఇక్కడికి వస్తున్నారని మండిపడ్డారు. నాన్ లోకల్ పొలిటీషియన్స్ మనకు అక్కర లేదు అంటూ మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. వారి డేటా గత ప్రభుత్వాలు తీసుకోనందున గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. ఈ రోజు డేటా ఉంది కాబట్టి గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. గుర్తింపు కార్డు ఉంటే డప్పు కళాకారులకు పింఛను ఉంటుందన్నారు. కళాకారులకు అండగా ఉండాలనే జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఏపీలో కళాకారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రక్క రాష్ట్రాల్లోనూ ఇవ్వలేదని మంత్రి రోజా పర్కొన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక కథనాలు రాస్తున్న పచ్చపత్రికలపై మంత్రి ఆర్కే.రోజా ఫైర్ అయ్యారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అంటే మీకు గౌరవం లేదా అని సూటిగా ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చూపించేందుకు మనసు రాలేదా అని మండిపడ్డారు. అంబేద్కర్‌కు నిజమైన వారసుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని



అందరూ అభినందిస్తుంటే పచ్చ మీడియా తట్టుకోలేకపోతోందని అన్నారు. పచ్చ మీడియాను..పత్రికలను బహిష్కరించాలన్నారు. శుక్రవారం రోజున ఒక్క నిమిషం కూడా అంబేద్కర్‌ను చూపించలేకపోయారని మంత్రి రోజా తెలిపారు. అంబేద్కర్‌ను పచ్చమీడియా అవమానించిందని.. అంబేద్కర్‌కు అండగా నిలబడిన వర్గాలను కూడా అవమానించిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాల్ మనీ సెక్స్ రాకెట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికి అంబేద్కర్ విగ్రహాన్ని వాడుకున్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. వంద అడుగుల విగ్రహం పెడతానని చెప్పిన చంద్రబాబు.. ఒక్క విగ్రహమైనా పెట్టాడా? అని ప్రశ్నించారు. ప్రచారాలు, సమస్యల డైవర్షన్‌కు చంద్రబాబు అంబేద్కర్‌ను వాడుకున్నారని అన్నారు. తోపు.. తురుము అని చెప్పుకునే చంద్రబాబు విజయవాడ నడిబొడ్డులో ఏరోజైనా ఇలాంటి కార్యక్రమం చేయగలిగారా? అని నిలదీశారు. అంబేద్కర్ స్మృతివనం చూసేందుకు రెండు కళ్లు సరిపోవని, మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని తెలిపారు. విజయవాడను ప్రపంచ పటంలో నిలిపిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. తమ సామాజిక వర్గమైన చంద్రబాబును కాపాడుకోవడం కోవడమే ఎల్లోమీడియా పని అని విమర్శించారు. టీడీపీ,జనసేన తోక పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి ఆర్కే రోజా అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జోగి నాయుడు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్ల నమోదులో చర్యలు తీసుకోవాలి

- **టిడిపి నేత వర్ల రామయ్య డిమాండ్**

**తిరుపతి, జనవరి20(శ్రీచక్ర) :**

ఏపీలో నకిలీ ఓట్ల అంశం క్రమంగా మరింత వేడెక్కుతోంది. 2021 తిరుపతి ఎంపీ ఎన్నికల్లో ఫేక్ ఓట్లు ఉన్నాయని తేలడంతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశా సస్పెండ్‌ను సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం దొంగ ఓట్ల అంశం గురించి రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా టీడీపీ నేత వర్ల రామయ్య దొంగ ఓట్లకు కారకులైన నేతలపై కూడా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు 2023 మార్చిలో జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అక్రమాలపై కూడా ప్రస్తావించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులు అధికారుల సహకారంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. గ్రాడ్యుయేట్లు కానీ వారిని సైతం గ్రాడ్యుయేట్లుగా ఓటు హక్కు కల్పించి బోగస్ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. కానీ అక్రమాలకు పాల్పడిన అధికారపార్టీ నేతలపై గానీ, అధికారులపై గానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై ప్రతీ పిర్యాదుతోపాటు ఆధారాలను సైతం ఎలక్షన్ కమిషన్‌కు పంపామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఫిర్యాదుపై చట్టప్రకారం ఇద్దరు తిరుపతి మునిసిపల్ కార్పొరేటర్లపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారని తెలిపారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు వర్ల రామయ్య. దొంగ సర్టిఫికేట్లతో గ్రాడ్యుయేట్లుగా సర్టి÷ చేసి ఓటు హక్కు కల్పించిన ఈఆర్ఓ, ఏఈఆర్ఓలుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. అసలు రాష్ట్రంలో ఎంతమంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు పొందారన్న సమాచారం అడిగినప్పటికీ నేటికి కూడా ఇవ్వలేదని చెప్పారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై బోగస్ ఓట్లు నమోదు చేసి ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మరోసారి కోరినట్లు టీడీపీ నేత వర్ల రామయ్య తెలిపారు.

# ఆడ పిల్లను రక్షించండి - ఆడపిల్లను చదివించండి

● జిల్లా కలెక్టర్ డా. జి సృజన

**కర్నూలు, జనవరి, 20(శ్రీచక్ర):**

ఆడ పిల్లను రక్షించండి – ఆడపిల్లను చదివించండి అని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పిలుపు ఇచ్చారు.శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ బాలికా వారోత్సవాలలో భాగంగా ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లను చదివించండి స్టిక్కర్లను, ప్రతిజ్ఞ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం సంతకాల సేకరణ పోస్టర్ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ బాలిక వారోత్సవాలను జనవరి 19వ తేది నుంచి 24 వ తేది వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల రక్షించుకోవడం, చదివించడం పై దృష్టి పెట్టాలన్నారు. సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ కూడా ఇందు కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలోని తల్లిదండ్రులు ఆడపిల్లలపై వివక్ష చూపకుండా వారికి కూడా మంచి విద్యను అందించి వారి అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా,భ్రూణ హత్యలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలలో అవగాహన కల్పించి ఆడపిల్లలను రక్షించాలని, ఆడపిల్లలను చదివించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, డిసిపిఓ శారద, శ్రీలక్ష్మి, కోఆర్డినేటర్ సుంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లా సరిహద్దు పంచలింగాల చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ

● జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

● ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

● జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**కర్నూలు, జనవరి 20(శ్రీచక్ర) :**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ %--% తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టులలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు - పంచలింగాల చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. మద్యం, డబ్బు తరలించే వాహానాలను గుర్తించే విధంగా ప్రతి వాహానాన్ని తప్పనిసరిగా తనిఖీలు చేయాలన్నారు. అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు సూచనలు, సలహాలు చేశారు. సీసీ కెమెరాలు, గట్టి ఫోర్సు ను ఏర్పాటు చేసి బాగా మానిటరింగ్ చేయాలన్నారు. చెక్ పోస్టులలో 24 గంటలు తనిఖీలు నిర్వహించాలన్నారు. వాహనాల తనిఖీల విరామం లేకుండా రెగ్యులర్‌గా సీసీ కెమెరాలలో రికార్డ్ అవుతున్నాయా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద అనుబంధ శాఖల సమన్వయంతో బాగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు పట్టణ డిఎస్పీ విజయశేఖర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా ఇంచార్జ్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి , సెబ్ ఏ ఈ ఎస్ రాజశేఖర్ గౌడ్, కర్నూలు తాలుకా ఎస్సైలు ఉన్నారు.

# అర్‌డీఓ సమావేశ హాల్‌ను ప్రారంభించిన కలెక్టర్ డా.సృజన



**కర్నూలు,జనవరి20 (శ్రీచక్ర):**

స్థానిక ఆర్డీవో కార్యాలయం ఆవరణంలో ఆధునికరించిన సమావేశ మందిరంను కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, డిఆర్ఓ కె మధుసూదన్ రావు, ఆర్డిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ బి సురేంద్ర, డిఎస్పి సుధాకర్ రెడ్డి, మరియు తహసిల్దార్లు పాల్గొన్నారు.

# అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



**పెద్దకడబూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన రామయ్య అక్షింతలను గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, గోమాత పూజ, గంగిపూజ చేయించి కలశాలతో భజన గీతాలతో ప్రతి ఇంటికి వెళ్లి జై శ్రీరామ్ అంటూ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పీకలబెట్ట మూకిరెడ్డి, బాపులదొడ్డి మహదేవ, అధిక సంఖ్యలో రామభక్తులు పాల్గొన్నారు.

# చెడిపోయిన బోర్‌కు మరమ్మతులు చేయరా?





**పెద్దకడబూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంళం గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద గత కొన్ని నెలలుగా చెడిపోయిన బోర్ కు గ్రామ పంచాయతీ మరమ్మతులు చేయించారా అని కాలనీవాసులు శనివారం ప్రశ్నించారు. గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద రెండు బోర్లు ఉండగా అందులో ఒకటి పైకోట ప్రజలకు తాగునీరు అందిస్తుందని, మరొకటి గుడి చుట్టుపక్కల కాలనీవాసులకు తాగునీటి కోసం ఉపయోగపడుతుందన్నారు. అయితే గుడి సమీప కుటుంబాలకు తాగునీరు అందించే బోరు చెడిపోయి నెలలు గడుస్తున్నా గ్రామ పంచాయతీ పట్టించుకోక పోవడంలేదని ఆరోపించారు. దీనిపై సర్పంచ్ కు, పంచాయతీ సెక్రటరీకి పలుమార్లు చెప్పినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెడిపోయిన బోర్ కు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రటరీ అయ్యపురెడ్డిని వివరణ కోరగా త్వరలో బోర్ కు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

# ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో నిరుపయోగంగా ఉన్న చెక్ బుక్ లకు పంచనామా

● జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



**కర్నూలు, జనవరి, 20(శ్రీచక్ర) :**

కలెక్టరేట్ జిల్లా ఖజానా స్ట్రాంగ్ రూమ్ లో నిరుపయోగంగా ఉన్న చెక్ బుక్ లకు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పంచనామా నిర్వహించారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా స్ట్రాంగ్ రూమ్ లో నిరుపయోగంగా ఉన్న చెక్ బుక్ లకు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిఓఎంఎస్ నెం.135 ప్రకారం జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించుకొని నిరుపయోగంగా ఉన్న చెక్ బుక్ లను పంచనామా చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా ట్రెజరీ, సబ్ ట్రెజరీలలో ఉన్న 2071 చెక్ బుక్ లన్నింటిని తెప్పించి కలెక్టరేట్ ప్రక్కన ఉన్న షటిల్ కోర్టులో ఒక్కొక్క చెక్ బుక్ ను పరిశీలించి వాటిని పంచనామా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఖజానా శాఖ డిడి రామచంద్రరావు, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకటరాయుడు, ఏటిఓలు జయలక్ష్మి, సుబ్బారాయుడు, స్ట్రాంగ్ రూమ్ ఎస్టీఓ కరుణాకర్, సునీల్, ట్రెజరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించండి

● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జనవరి, 20(శ్రీచక్ర):**

రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రహదారి భద్రతా మాసోత్సవాలకు సందర్భంగా పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలకు భాగంగా జనవరి 20వ తేది నుంచి ఫిబ్రవరి 19తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణించకూడదన్నారు. మోటారు యాక్ట్ చట్టం సెక్షన్ 129 ప్రకారం వాహనదారులు వాహనాలు నడిపేటపపుడు హెల్మెట్ ధరించాలి లేని యెడల సెక్షన్ 177 ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదే విధంగా కారులో ప్రయాణించే వారు డ్రైవర్ తో సహా అందరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, కారు నడిపే సమయంలో ఫోన్ ఉపయోగించకూడదన్నారు. సిగ్నల్స్ ను అనుసరించి నియమ నిబంధనలు పాటించని పాదచారులకు రోడ్డున దాటే అవకాశం కల్పించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిటిసి శ్రీధర్ రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం, ఆర్టీవో రమేష్, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, ఆర్ అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి యువగర్జన సభకి బయలుదేరిన మంత్రాలయం వాల్మీకి సోదరులు



**కౌతాళం, జనవరి 20 (శ్రీచక్ర) :**

ఈరోజు కర్నూల్ నందు జరుగుతున్నా వాల్మీకి బోయ (ఎస్టీ) పునరుద్దరణ లక్ష్యంగా వాల్మీకి యువగర్జన సభకు సంఘీభావంగా బయలుదేరిన మంత్రాలయం తేదేపా సీనియర్ నాయకులు శ్రీ చూడి ఉలిగయ్య గారి కుమారులు సురేష్ నాయుడు గారు మరియు రఘునాథరెడ్డి,రామక్రిష్ణ రెడ్డి .అదేవిధంగా సీనియర్ నాయకులు జనసేన ఇంచార్జీ లక్ష్మన్న గారు మరియు వాల్మీకి కుటుంబ సభ్యులు.

# రైతున్నల ద్రోహి చంద్రబాబు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

రైతున్నల ద్రోహి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కమలాపురం లో శుక్రవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు మందు, డబ్బులు ఇచ్చి స్థానిక నాయకులు జనాన్ని తరలించారని దుయ్యబట్టారు. ప్రజలు చంద్రబాబు ను నమ్మే పరిస్తితి లేదని, ఆయన ప్రజల విశ్వాసం కోల్పోయారని తెలిపారు. టిడిపి అదినేత చంద్రబాబు సభలో మాట్లాడిన మాటలు సంతలో తాయత్తులు, సరుకులు అమ్మే పరిస్తితి లా ఉందని వ్యంగ్యంగా విమర్శించారు. నాగలి పట్టిన ఏ ఒక్క రైతు చంద్రబాబు కు ఓటు వెయ్యరని, కారణం చంద్రబాబు రైతున్నల ద్రోహి అని అన్నారు. పదవి వ్యామోహంతో చంద్రబాబు నోటికి వచ్చిన అపద్దపు హామీలను ఇస్తున్నాడని తెలిపారు. డ్వాక్రా రుణాలు హామీ చెప్పి మహిళలను ఇబ్బంది పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని, నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను చంద్రబాబు మోసం చేశాడని వివరించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు తిరిగి వైసీపీ నే ఆశీర్వాదిస్తారని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనం చెల్లించాలి

- 11 నెలలుగా రాగిసరి, గుడ్లు ఉడకబెట్టినందుకు చెల్లిస్తామన్న అదనపు వేతనం తక్షణం చెల్లించాలి : ఏఐటీయూసీ




**కడప సిటీ, జనవరి 20 (శ్రీచక్ర) :**

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని, రాగిసరి, గుడ్లు ఉడకబెట్టినందుకు అదనంగా నెలకు 3వేలు ఇస్తామన్న వేతనం గత 11 నెలలుగా ఇవ్వలేదని, తక్షణమే చెల్లించాలని యూనియన్ నాయకులు కోరారు. అట్లా జరగని పక్షంలో జనవరి 29న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి స్వీపర్లంతా తరలిరావాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ప్రభుత్వ పాఠశాల లో పనిచేసే స్వీపర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి గత నాలుగు సంవత్సరాలు పైబడి 6000/-రూ వేతనముతో స్వీపర్లుగా నియమించారని గుర్తు చేశారు. వీరు చేసే పని పారిశుద్ధ్య కార్మికుల కన్నా ఎక్కువగా ఉన్నదని, పారిశుద్ధ కార్మికుల వేతనం వర్తింపజేసి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్లపై విద్యా కమిటీల ప్రమేయం ఉండకుండా, రాజకీయ వేధింపులు లేకుండా,ఉద్యోగ భద్రత కల్పించి, సామాజిక భద్రత చట్టంలో భాగంగా యూనిఫాము, పీ ఏ ఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు కింద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న అందులో పని చేస్తున్నటువంటి స్వీపర్ల సంక్షేమం విస్మరించడం బాధాకరంగా ఉందన్నారు. ప్రతి వందమంది విద్యార్థులకు ఒక స్కూల్ స్వీపర్ ఉండే విధంగాను,ప్రత్యేక కేంద్ర బడ్జెట్ కేటాయించి నెలనెలా వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నగర కార్యదర్శి ఉద్దే మద్దిలేటి,నాయకులు నాగిరెడ్డి, స్వీపర్లు కుమారి, షాకిర, నాగలక్ష్మి, వెంకటసుబ్బమ్మ,మంజుల భారతి, వెంకటమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా

- జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్




**కడప, జనవరి 20 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలని, ట్రబుల్ మాంగర్లు, చెడు నడత కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి ఎలక్షన్ ఓరియెంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్.పి ప్రారంభించి వారికి దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగే అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఎప్పటికప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు తెలియచేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ లు కె.అశోక్ రెడ్డి, జి.రాజు, జిల్లాలోని ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత కరపత్రం ఆవిష్కరిస్తున్న ఆర్టీవో, పోలీస్ అధికారులు




**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్టీవో కార్యాలయంలో శనివారం రహదారి భద్రతా నియమాలపై కరపత్రాలు, బ్యానర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ నారాయణ నాయక్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ యుగంధర్, రూరల్ సిఐ రమణారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ నరసింహులు, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రా కదలి రా సభకు ప్రజా స్పందన అద్భుతం

- టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు



**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

కడప జిల్లాలోని కమలాపురంలో శుక్రవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన రా.. కదలిరా సభ విజయవంతమైందని టీడీపీ రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక అన్న క్యాంటీన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రా కదలి రా సభకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని అన్నారు. ఈ సభ విజయవంతమైన నేపథ్యంలో, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల సందర్భంగా త్వరలో వైసీపీ కి చెందిన ముఖ్య నేతలు టీడీపీ లో చేరబోతున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని ఎన్నికల కోడ్ ప్రొద్దుటూరులో మాత్రమే ఉందని, అనధికార నగదు అని సాధారణ ప్రజల సొమ్ము సీజ్ చేయడం దారుణమని దుయ్యబట్టారు. చంద్రబాబు దగ్గర పని చేసిన వ్యక్తి ప్రస్తుత ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు అని, కానీ ఆయన గతాన్ని మరచి చంద్రబాబు ను విమర్శించడం రాచమల్లుకు తగదని సూచించారు. ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికలలో ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియర్, మాజీ మండల ప్రెసిడెంట్ శెట్టిపల్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్సారైటీ కాలేజీ చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, 23,24 వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాష, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ఎస్పీకి విన్నవించేందుకు సిద్ధం

- ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి




**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

సామాన్యులను, వ్యాపారులను పోలీసులు ఇబ్బంది పెట్టరాదని ఎమ్మెల్యే తో కలిసి ఎస్పీకి విన్నవించేందుకు తాను సిద్ధమని ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పోలీసులు ఎన్నికల కోడ్ లేకున్నా వ్యాపారస్తుల వద్దకు వెళ్లి అక్కడికి వచ్చిన జనం వద్ద రసీదులు లేకుండా ధనం వుందని సీజ్ చేయడం వెనుక ఎమ్మెల్యే ఉన్నారని వివరించారు. ఆయనే పట్టిస్తారు, ఆయనే సానుభూతి తెలిపేందుకు వెళ్లి ధర్నా చేస్తారని విమర్శించారు. ఎమ్మెల్యే వేయించుకున్న సీఐ ఇబ్రహీంఎమ్మెల్యే దగ్గరకు రోజూ వెళతారని తెలిపారు. 30 మద్యం బాటిళ్లు పట్టుకుంటే ఎక్సయిజ్ స్టేషన్ కు వెళ్ళిన ఎమ్మెల్యే కూతురు పెళ్లి బంగారు కోసం వెళితే పట్టుకున్న వ్యక్తి పక్షాన మాట్లాడటానికి పోలీసు స్టేషన్ కు వెళ్ళరా అన్నారు. ఎమ్మెల్యే లక్షల లక్షల డబ్బు దాన ధర్మాలు చేసే అయన వాహనాన్ని పోలీసులు ఎందుకు చెక్ చేయరని, డబ్బు కట్టలు కట్టలుగా పెట్టీ పంచెప్పుడు ఆ డబ్బు ఎక్కడిది అని పోలీసులు అడగరో తెలిపాలన్నారు. సామాన్యుల డబ్బు పట్టుకుంటారే కానీ ఎమ్మెల్యే డబ్బు పట్టుకోరా అని ప్రశ్నించారు. ఎస్పి దగ్గరకు వెళ్లి ఈ అనధికార దాడులు ఆపాలని పిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే వస్తారా తెలిపాలన్నారు. వ్యాపారస్తుల పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వైఎస్ జబీవుల్లా, మాజీ పట్టణాధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, నాయకులు బాబుల్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో జగన్‌కు ఘోర పరాజయం తప్పదు



- రా, కదలిరా చంద్రబాబు సభ విజయవంతం
- టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప అర్బన్, జనవరి 20 (శ్రీచక్ర) :**

జరగబోవు ఎన్నికల్లో జగన్ కు, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఘోర పరాజయం తప్పదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. నగరంలోని 41 డివిజన్, బిల్డప్ వద్ద స్థానిక యువకులు, మహిళలు పెద్ద ఎత్తున టిడిపిలోకి శనివారం చేరగా, వారికి శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్చార్జ్, టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి లు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్, ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించి, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యమన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు గ్రహించారన్నారు. ఎక్కడికి వెళ్ళినా టిడిపికి ఉప్పెనల ప్రజాదరణ వస్తుందన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవిని ఆదరించి, గెలిపించాలని ఆయన కోరారు. రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ జరగబోవు ఎన్నికల్లో జగన్ సొంత గడ్డ, కడప జిల్లాలో టిడిపి జెండా ఎగురుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. చేరికలు పార్టీకి మరింత బలం చేకూరుస్తుందన్నారు. చేరిన వారు టిడిపి గెలుపే లక్ష్యంగా సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె పార్టీలో చేరిన వారిని కోరారు. కమలాపురంలో రా, కదలిరా చంద్రబాబు బహిరంగ సభ కు అశేష జనం తరలివచ్చి విజయవంతం చేశారన్నారు. విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా డివిజన్ కు విచ్చేసిన శ్రీనివాసరెడ్డి, మాధవిలకు స్థానికులు క్రేన్ సాయంతో గజమాలను అలంకరింపచేసి, పటాసుల మోతలతో, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, బి, శ్రీధర్, సుధాకర్ యాదవ్, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కడపలో షర్మిలకు అపూర్వ స్వాగతం... జూలు విధించిన కాంగ్రెస్

**కడప సిటీ, జనవరి 20 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మకు శనివారం కడపలో అపూర్వ స్వాగతం లభించింది. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రత్యేక విమానంలో షర్మిలమ్మతోపాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, కడప విమానాశ్రయానికి చేరుకున్నారు.. విమానాశ్రయం వద్ద మాజీ రాజ్యసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి,జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో గజమాలతో క్రేన్ సహాయంతో స్వాగతం పలికారు... దాదాపు 200 వాహనాల్లో కడప విమానాశ్రయం వద్దనుండి బయలుదేరి పెల్లి మర్రి మీదుగా వేంపల్లి కు ర్యాలీగా చేరుకున్నారు. వేంపల్లి లోస్థానిక నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఘనంగా స్వాగతం పలికారు.అక్కడి నుండి మోటార్ బైక్ ర్యాలీ ముందు కు సాగుతు ఇడపలపాయి ఎస్టేట్ కు చేరుకున్నారు..జిల్లాలో కాంగ్రెస్ పార్టీకు గత వైభవం వచ్చినట్లే కనిపిస్తుంది అని ఆయన అన్నారు. ప్రధాన పార్టీలైన వైకాపా తెలుగుదేశం పార్టీలతో దీటుగా కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శైలజానాథ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్,జకరయ్య, ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తారు, అనంతపురం జిల్లా అధ్యక్షులు ప్రతాపరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అల్లా ప్రకాష్,మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, విష్ణు ప్రితమ్ రెడ్డి, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి,పూల నజీర్ శర్మ, అమర్నాథరెడ్డి,ధ్రువ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలు రాజ్యాధికారం కోసం మరో స్వతంత్ర పోరాటం చేయాలి





**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

బీసీలకు చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లాకా వెంగళరావు తెలిపారు. బీసీల రాజ్యాధికారం కోసం మరోస్వాతంత్య పోరాట రథయాత్ర పట్టణానికి చేరుకున్న సందర్భంగా స్థానిక ఎనీఓ హెూంలో శనివారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 70 కోట్లమంది బీసీలు ఉన్నా ఏ రాష్ట్రంలో కూడా బీసీలకు రాజ్యాధికారం దక్కడం లేదని తెలపారు. రాష్ట్రంలో 140 బీసీ కులాలు ఉన్న చట్ట సభలకు వెళ్లిన వారు ఒకరిద్దరే బీసీ నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. కీలక పదవులన్నీ నాలుగైదు కులాల వారే అనుభ విస్తున్నారని, ఇతర కులాలకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప దేశంలో సామాజిక న్యాయం ఎక్కడా అమలు కాలేదన్నారు. ఎవ్వరూ అడగక పోయినా బీజేపీ ప్రభుత్వం ఈ బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. బీసీలకు కూడా అట్రాసిటీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు ఒక కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలిపి గెలుపించుకోవాలని కోరారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను వాడుకుని వదులేస్తున్నారని, వారి సంక్షేమానికి ఏరోజు కృషిచేయడం లేదన్నారు. బీసీ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బీసీలు విద్యలేక అభివృద్ధి సాధించలేక పోతున్నారని ఇప్పటికి జీవణోపాధికి కుల వృత్తుల పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్య వచ్చి ఇన్నేళ్లు అయినా బీసీలు అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెన్నా సరళాదేవి మాట్లాడుతూ ఇప్పటికీ బీసీలకు చట్టసభల్లో పరైన ప్రాతినిధ్యం లేదన్నారు. ప్రొద్దుటూరులో 65శాతం పైగా బీసీ ఓటర్లు ఉన్నా బీసీల ప్రాతినిధ్యం లేకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తొగటవీర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ మాట్లాడుతూ జనగణనలో కులాగణన చేపట్టేలా కేంద్రాన్ని కోరాలని సూచించారు. ముందుగా మహాత్మాజ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ అందరికి భోజన ఏర్పాటు చేశారు. సమాఖ్య స్టేట్ సెక్రటరీ జనరల్ వెంకట రమణ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గురుమూర్తి యాదవ్, రెడ్డెయ్య, కత్తి విజయకుమార్, టి, దుర్గారావు, విజయవాడ టౌన్ వైస్ ప్రసిడెంట్ లక్ష్మణరావు, రాష్ట్ర ప్రచార అధ్యక్షులు చింతల కృష్ణ, కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబాన్ భీ, వైస్ ప్రసిడెంట్ లక్ష్మీదేవి, జింకా రాజశేఖర్, గీత, ప్రభుకుమార్, జింకా జయప్రకాష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామ మందిరం ప్రతిష్ఠ నేపథ్యంలో ప్రొద్దుటూరులో పీస్ కమిటీ సమావేశం



**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠా మహెూత్సవం సందర్భంగా ఎస్పీ గౌతమ్ తవాంగ్ ఆదేశాల మేరకు వివిధ మత, కుల పెద్దలతో శనివారం ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కడప జిల్లా అడిషనల్ తుషార్ దూడి అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅందరూ కుల మత భేదాలు లేకుండా అందరం భారతీయులం అనే భావాన్ని వ్యక్తపరిచారు. అలాగే ప్రశాంత ప్రొద్దుటూరు గా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే యువత అనవసరంగా సోషల్ మీడియాలో వచ్చే వార్తలు, మెసేజ్ లు, వీడియో, ఆడియో లు నమ్మి శాంతి కి విఘాతం కలిగించకూడదని తెలిపారు. ఏదేని రెచ్చగొట్టే న్యూస్ లాంటివి రూమర్లు స్ప్రెడ్ అయిన మొదట లోకల్ పోలీస్ కి సమాచారం ఇచ్చి వెరిఫై చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు సబ్ డివజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడం తనకు ఎంతో సంతోషం

- **చల్లా రాజగోపాల్ యాదవ్**

**ప్రొద్దుటూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

పరుల ఆకలి తీర్చగలగడం తన అదృష్టమని రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు, చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్ లోని పాత బస్టాండ్ వద్ద శనివారం సందర్భంగా ఎంతో రుచికరమైన గీరైస్, దాల్చా, తీయని సేమియా పాయసం, పెరుగన్నం, టమోటా చట్నీ, దాదాపు 800 మందికి మంచి రుచికరమైన భోజనాన్ని ప్రజలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శక్తికొలది ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే అవకాశం తనకు అందించిన ఆ భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా కొనసాగే ఈ అన్నదాన కార్యక్రమం యాదా విధిగా కొనసాగుతుందన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తమ పనులపై వచ్చే సామాన్య ప్రజలకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం అయా ప్రాంతాల్లో మునుపటి లాగానే కొనసాగుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, నేలటూరు సంజీవరాయుడు యాదవ్, నేలటూరు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, హరీష్, గంగాధర్ యాదవ్, రామయ్య యాదవ్, టైలర్ ప్రసాద్, జయచంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు,



# శాశ్వత లోక్ అదాలత్‌తో సత్వర సేవలు

- **శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్**





**కడప అర్బన్, జనవరి 20 (శ్రీచక్ర) :**

సేవా రంగాలలో లోపాలకు సత్వర న్యాయం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర హై కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజిత న్యాయ సేవల అవగాహన కార్యక్రమం శనివారం ఉదయం యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన పరిపాలన భవనంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాలులో నిర్వహించారు. వై వి యు లీగల్ సెల్, నోడల్ ఆఫీసర్ డా. ఆర్.వి. జయంత్ కశ్యప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పి జి కళాశాల ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా ప్రతి పౌరుడు న్యాయం పొందే హక్కు కల్పించిందన్నారు. అందులో భాగంగా అవసరమైన ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించేందుకు శాశ్వత లోక్ అదాలత్ పనిచేస్తుందని ఇక్కడ లభించే తీర్పు సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో సమానమని, తీర్పు వెలువడ్డాక పై కోర్టుకు అప్పీల్ అనేది ఉండవని స్పష్టం చేశారు. రూ. కోటి విలువ గల వివాదాలు ఇక్కడ ప్రజాప్రయోజిత సేవ రంగాలకు సంబంధించి రవాణా, సమాచార, విద్యుత్, నీటి సరఫరా, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ప్రజా సేవలు, ప్రజారోగ్యం, బీమా సౌకర్యాలు, విద్యాసంస్థలు, స్థిరాస్తి వ్యాపారం, ఉపాధి హామీ, బ్యాంకుల సేవా లోపాలు ఎదురైనప్పుడు పర్మనెంట్ లోకాదాలత్ సత్వర సేవలు పొందవచ్చు అన్నారు. 90 రోజుల్లో పై వెలువడి బాధితులకు స్వాంతన కలిగిస్తామని గతంలో వెలువడిన తీర్పులను ఉదహరిస్తూ అవగాహన కల్పించారు. హిందూ వారసత్వ చట్టం- 1956 ద్వారా కూతుర్లకు కూడా ఆస్తి హక్కు ఉందని వివరించారు. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి వేదిక అన్నారు. సమస్య ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా న్యాయస్థానాలను ఆశ్రయించాలంటే చట్టాల పట్ల అవగాహన పొందాలన్నారు. ఇలాంటి వేదికలు దోహదపడతాయన్నారు. నిరంతర , మొబైల్ , రోజువారీ, జాతీయ , మెగా శాశ్వత లోక్ అదాలత్‌ల ద్వారా బాధిత ప్రజలకు సేవలు అందుతున్నాయి అన్నారు. అనంతరం న్యాయపరమైన సందేహాలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా న్యాయపరంగా సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైవీయూ కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణ సమన్వయ బాధ్యతను వైవియూ కు అప్పగించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయ లీగల్ సెల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ వి జయంత్ కశ్యప్, లోక్ అదాలత్ కార్యాలయ సహాయకులు సయ్యద్ సాహేబ్,వైవీయూ అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాష్టీకం

- **కారు రోడ్డుకు అడ్డంగా పెట్టి దాడి**

**అన్నమయ్య, జనవరి20(శ్రీచక్ర) :**

జిల్లాలో ఓ ఆర్టీసీ డ్రైవర్ పట్ల కారు డ్రైవర్, అతడి అనుచరులు అనుచితంగా ప్రవర్తించారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న కారును తీయాలని అన్నందుకు ఆర్టీసీ డ్రైవర్‌పై కారు డ్రైవర్ దాడి చేశాడు. జిల్లాలోని రాయచోటి శివారుల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్టీసీ అమరావతి సర్వీసు బస్సు కడప నుంచి బెంగళూరుకు వెళ్తున్న సమయంలో రాయచోట శివారులో ఓ కారు రోడ్డుకు అడ్డంగా నిలిచి ఉండటాన్ని డ్రైవర్ గుర్తించాడు. దీంతో రోడ్డుపై అడ్డంగా ఉన్న కారును తీయాలని కారు డ్రైవర్‌ను ఆర్టీసీ డ్రైవర్ కోరారు. ఈ విషయంపై మాటా మాటా పెరిగి ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కోపంతో ఊగిపోయిన కారు డ్రైవర్, అతని అనుచరులు కలిసి ఆర్టీసీ డ్రైవర్‌ను చితకబాదారు. ఈ ఘటనలో డ్రైవర్‌తో పాటు మరో అటెండర్‌కు గాయాలయ్యాయి. దాడి అనంతరం కారు డ్రైవర్, అతని అనుచరులు అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే స్థానికులు గాయపడిన ఆర్టీసీ డ్రైవర్, అటెండర్‌ను రాయచోటి ఆస్పత్రికి తరలించారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రతి ఒక్క మహిళ, బాలిక సమస్యను చెప్పగలిగే నేర్పరితనం, ఫిర్యాదు చేసే ధైర్యం ఉండాలి






- లైంగిక వేధింపులు నిరోధక చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలి
- మూడవ అదనపు గౌరవ న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి

**భీమవరం, జనవరి 20 (శ్రీచక్ర) :**

శనివారం స్థానిక కోర్టు సమావేశ మందిరంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక చట్టం పై అవగాహన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మూడవ అదనపు గౌరవ న్యాయమూర్తి, చైర్ పర్సన్ శ్రీమతి పి.శ్రీ సత్యా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు, బాలికలను రక్షించడానికి ఎన్ని చట్టాలు ఉన్న మనలో ఐక్యత లేకపోయినా, బాధితులకు సంఘీభావం తెలపకపోయినా మనకు ఉన్న హక్కుల గురించి అవగాహన లేకపోయినా వాటిని సమర్థవంతంగా వినియోగించు కోలేమని న్యాయ మూర్తి అన్నారు. మన కళ్ళముందే ఒక మహిళకు అన్యాయం జరిగినప్పుడు దానిని అందరూ సామూహికంగా ఖండించడంతో పాటు బాధితురాలు పూర్తిస్థాయిలో సంఘీభావం తెలిపి ఆమె తరపున ధైర్యంగా పోరాడి, పిర్యాదుకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరిలో తమ హక్కులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నపుడే మనకు ఆత్మస్థైర్యం, సమస్యను ఎదుర్కొగలమని ధీమా ఉంటుందన్నారు. జిల్లాలో మహిళలు, బాలికల హక్కులు పై ఐసిడిఎస్ శాఖ, అనేక సంస్థలు పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. బాధిత మహిళల సమాచారం, ఫొటోలు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రసారం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిందితుడు పై తీసుకున్న చర్యలు మీడియా తెలిపినా పర్వాలేదని, అప్పుడే వారికి భయం ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో లంచం తీసుకుంటే చర్యలు, టోల్ ఫ్రీ నెంబర్లు ఎలా ఉంటాయో, అదేవిధంగా మహిళలపై లైంగిక వేధింపులు జరగకూడదని, జరిగితే పడే శిక్షలు ట్రోల్ ఫ్రీ నెంబరు బోర్డులు పెట్టాలన్నారు. ప్రతి కుటుంబంలో అమ్మా, నాన్న, సోదర, సోదరీ మణులు మధ్య ఎటువంటి వాతావరణం ఉంటుందో అదే విధంగా ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, సంస్థల్లో ఉండాలన్నారు. లైంగిక వేధింపులు నిరోధించాలని మౌత్ టు మౌత్ తో పాటు, విస్తృత ప్రచారం జరగాలని మూడవ అదనపు గౌరవ న్యాయమూర్తి, చైర్ పర్సన్ శ్రీమతి పి.శ్రీ సత్యా దేవి కోరారు. ఈ సమావేశంలో గౌరవ న్యాయమూర్తులు బి అప్పల స్వామి, ఏ పవన్ కుమార్, జి సురేష్ బాబు, డి ధన రాజు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు యం.వి రమణారావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, ఆర్డీవో కార్యాలయం ఏవో ఏ.శివ కృష్ణ, ఆర్టీసీ పర్సనల్ ఆఫీసరు యల్.గీతావాణి, కన్స్యూమర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు వి.కరుణాకరరావు, వివిధ శాఖల సూపర్డెంట్లు, మహిళా ఉద్యోగులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం, జనవరి 20 (శ్రీచక్ర) :**

అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించి విలేకరులతో మాట్లాడారు. ముందుగా 34 వ వార్డులో 20 లక్షల 50 వేల నిధులతో సీత టవర్స్ నుండి గోపికృష్ణ టవర్ వరకు, ఎస్ ఆర్ కె ఆర్ రోడ్డు నుండి ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపం వరకు నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం 35వ వార్డులో 19 లక్షల50 వేల నిధులతో ఆదర్శనగర్ రెండవ వీధి నుండి వంశీకృష్ణ నగర్ లోని కాస్మో క్లబ్ వెనుక వరకు నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. తదుపరి 35వ వార్డులో 29 లక్షల 50 వేల నిధులతో ఉండి రోడ్డు నుండి వి ఎస్ ఎస్ గార్డెన్స్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును, 36వ వార్డులో 10 లక్షల 50 వేల నిధులతో సత్యవతి నగర్ టౌన్ స్టేషన్ కాంపౌండ్ వాల్ నుండి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వరకు నిర్మించిన సిసి రోడ్డును, 37వ వార్డులో 23 లక్షల 50 వేల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లుగా భీమవరం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ విధంగా అభివృద్ధి పనులు చేయలేదని అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చేసుకుని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమవరం నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడమే కాకుండా నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మందికి పైగానే ఇళ్ల స్థలాలను పట్టాలను అందించామని అన్నారు. అభివృద్ధిలో భీమవరం నియోజకవర్గం రాష్ట్రస్థాయిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తున్నానని అన్నారు. ప్రజలు సూచనల మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ముఖ్యంగా భీమవరం పట్టణంలో ఇప్పటి వరకు చూస్తే దాదాపుగా 100 కోట్లకు నిధులు పైబడి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తాను భీమవరంలో 100 పడకల ఆసుపత్రి కోసం ప్రతిపాదనలు చేశానని, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు ఎకరాలలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యనమదుర్రు డ్రైన్ పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 36 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం టెండర్ ప్రక్రియ జరుగుతుందని త్వరలోనే పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కంపోస్ట్ యార్డు కు ఆరున్నర ఎకరాల భూమిని సేకరించిన తో పాటు అక్కడికి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అభివృద్ధి అనేది ఒక బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు , మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, గాదిరాజు సుబ్రహ్మణ్యరాజు, ఏఎస్ రాజు, నడింపల్లి అప్పలరాజు, చిలుకూరి బోసురాజు, ,గొట్టుముక్కల రామకృష్ణంరాజు, సీతారామరాజు, చెన్ను చంటి, కొప్పర్తి వీర రాఘవులు, రేవూరి గోగిరాజు, పత్తి నరసింహారావు, దంతులూరి లక్ష్మీపతి రాజు, నాగదుర్గ, చిన్నమిల్లి వెంకటరాయుడు తిరుమాని రాము, మండలి నరేంద్ర, చింతలపాటి సుబ్రమణ్య రాజు, ముదునూరి స్వాతి సుబ్బరాజు, అడపా బాబ్జి, గొట్టుముక్కల సుబ్బరాజు, పూజారి రంగ, ముత్యాల బుజ్జి మానేపల్లి నాగన్న బాబు,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగీ వుండాలి

**సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు**




**రామచంద్రపురం, జనవరి 20 (శ్రీచక్ర) :**

చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల న్యాయ సేవా ధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్లో కూడా పలుమార్పులు సంభవిస్తున్నాయన్నారు. వాటిని అందరూ తెలుసుకోవాలనే ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. పోక్సో, గృహ హింస, వేధింపులకేసులు, పై ఆయన వివరించారు. జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ చట్ట నియమనిబంధనలు పాటించాలన్నారు.. పలు చట్టాలపై బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ వాడ్రేవు సాయి ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు డి.పి. శాస్త్రీ, కముజు సూర్య నారాయణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు టి.చలపతి, బండి శ్రీను, విఠల్, పాలచర్ల భరత్, కోర్టు సిబ్బంది.. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్కైటిల్ యాక్ట్ ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టంరద్దు చేయాలి

- సిపిఎం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం
- భీమవరంలో ప్రజాతంత్రవాదులతో రౌండ్‌టేబుల్ సమావేశం




**భీమవరం, జనవరి 20 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ ట్కైటిల్ యాక్ట్ ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం (యాక్ట్23/2022)జి.ఒ నెంబరు 512 ప్రజలయొక్క రాజ్యాంగ బద్దమైన, చట్టబద్దమైన భూమి హక్కులకు తీవ్ర విఘాతాన్ని నష్టాన్ని కలుగ జేస్తుందని దీనిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ రాజకీయ పారీల స్థానిక నాయకులతో, మేధావులతో, న్యాయవాదులతో, ప్రజాతంత్రవాదులతో రౌండ్‌టేబుల్ సమావేశం సిపిఎం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షతన చాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగింది. బలరాం మాట్లాడుతూ భూమి హక్కుల యాజమాన్యంలో సమూల మార్పులు చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ల్యాండ్ ట్కైట్లింగ్ అథారిటీ పేరుతో తీసుకు వచ్చిన చట్టం రాజ్యాంగ బద్దమైన, చట్టబద్దమైన భూమి హక్కులకు తీవ్ర విఘాతాన్ని కలుగ జేసేవిధంగా ఉందన్నారు.భూమిపై హక్కులు నిర్ధారించే అధికారాన్ని రెవెన్యూ అధికారులకు అప్పజెప్పడం అంటే దీనిలో సామాన్యులకు,పేదలకు భూ వివాదాలు తలెత్తితే రెవెన్యూ అధికారులు ఎవరిపక్షనా ఉంటారో ఆలోచించాలని ఎవరి పక్షాన న్యాయం జరుగుతుందో ప్రత్యేకించి చెప్పనవసరంలేదన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 550కోర్టులు పరిష్కారం చేయలేని సమస్యల్ని ట్రిబ్యునల్ ద్వారా పరిస్కారం చేస్తాయంటే హాస్యాస్పదం అన్నారు.భూమికల్గిన రైతాంగానికి, ప్రజానీకానికి భూ సమస్యలు ఈ ట్రిబ్యునల్ ద్వారానే తేల్చుకోవాలి. మండల స్థాయి ట్రిబ్యునల్‌లో తేలకపోతే జిల్లాస్థాయి ట్రిబ్యునల్‌కి వెళ్ళాలి జిల్లాస్థాయిలో కూడా తగాదాలు తేలకపోతే హైకోర్టుకి వెళ్ళాలని ఈ చట్టం చెబుతోంది.ముఖ్యంగా చిన్న కమతాలు కల్గిన వెనుకబడిని తరగతుల్కైన ఎస్సి,ఎస్టి,బిసిలకు ఎదురయ్యే భూ సమస్యలకు హైకోర్టులు చుట్టూ తిరగ గలరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది రైతాంగానికి,భూ యజమానులకు ఇది ఒక నల్లచట్టం అని బలరాం అన్నారు. దీనిని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు మాజీ ఎం.ఎల్.ఎ దిగుపాటి రాజగోపాల్ మరియు పూరిళ్ళ శ్రీనివాస్,కామన మునిస్వామి() మాట్లాడుతూ ఈ చట్టం యొక్క నష్టాలన్ని వివరించారు. ఇది పూర్తిగా భూమికల్గిన రైతాంగానికి, ప్రజానీకానికి నష్టదాయకమైనదన్నారు.సామాన్య రైతాంగానికి సమస్యలు తలెత్తితే మండల, జిల్లా ట్రిబ్యునల్స్ చుట్టూ కాళ్లు అరిగేట్లు తిరగడమే తప్ప న్యాయం జరిగేది ఉండదన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక చట్టాలు గాని చర్యలు కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు చేపడితే ప్రజల పక్షాన ఉండి ముందుగా పోరాడేది వామపక్షాలే నన్నారు. రాష్ట్ర వైసిపి తీసుకువచ్చిన ఈ ప్రజావ్యతిరేక ల్యాండ్ ట్కైటిల్ యాక్ట్‌ని తక్షణం రద్దుచదేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ఈ చట్టం ఏద్కైతా ఉందో అత్యంత ప్రజావ్యతిరేకమైన, రాజ్యాంగ విర్దుమైన నిర్ణయం అన్నారు.దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం వెంటనే రద్దుచేయాలని కోరారు. ఈ రౌంట్ బేల్ సమావేశంలో ఉండపల్లి రమేష్‌నాయుడు జనసేన పార్టీ, ఎ. వంశీరెడ్డిగారు కాంగ్రెష్ పార్టీ, లంకా కృష్ణమూర్తిగారు ఫార్వర్డ్‌బ్లాక్,గులిపల్లి రాంబాబుగారు ఎం.సిపిఐయు, మొగళ్ళు వెంకట రమణారావు భీమవరం బార్ అసోషియేషన్, గంగాధర రెడ్డి అడ్వకేట్, పి.రమేష్ బాబు భీమవరం బార్ అసోషియేషన్, చిర్ల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి సీనియర్ జర్నలిస్టు, బాతిరెడ్డి జార్జి వ్యవసాయకార్మిక సంఘం, కె.క్రాంతిబాబు కెవిపిఎస్, మామిడిశెట్టి రామాంజనేయులు కౌలురైతు సంఘం తదితరలు పాల్గొని కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క నీతి ఆయోగ్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర వైసిపి ప్రభుత్వం రూపొందించినఈ ల్యాండ్‌ట్కైటిల్ ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం(యాక్ట్ 23/2023)యొక్క నష్టాల్ని చర్చించి తీవ్రంగా వ్యతిరేకించారు వెంటనే రద్దు చేయాలని కోరారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదు

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు




**భీమవరం, జనవరి 20 (శ్రీచక్ర) :**

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు హెచ్చరించారు.40 రోజుల నుంచి అంగన్వాడీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా కేంద్రం భీమవరంలో శనివారం ఉదయం 10 గంటలకు కార్మిక సంఘాలు సిఐటియు ఏఐటీయూసీ టియుసిసి ఆధ్వర్యంలో చేపట్టారు. 40 నిమిషాల పాటు చేసిన రాష్ట్ర రోకతో ట్రాఫిక్ స్తంభించింది కొంత సేపు పోలీసులు హల్చల్ చేశారు అంగనవాడి మహిళల పట్ల సిఐ శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించి వీళ్ళు తన్నించుకున్నంత వరకు అంటే అనుచిత వ్యాఖ్యలు చేశారు దీనిపై కార్మిక సంఘాల నాయకులు మండిపడ్డారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు ఏఐటీయూస చెల్లబోయిన రంగారావు నాయకులు దండు శ్రీనివాసరాజు మాట్లాడుతూ మహిళా సాధకరితన చెప్పుకునే మీరు అదే మహిళలు 40 రోజులుగా సమ్మె చేస్తుంటే చలనము లేదన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించడం మంచిదే అన్నారు కానీ ఆయన ఆశయాలను అమలు చేయాలన్నారు అంబేద్కర్ రహించిన రాజ్యాంగం ఏం చెప్పింది ప్రతి పేదవాడికి కూడు గూడు నీడ కల్పించాలని చెప్తుంటే అదే అంగన్వాడీలు 40 రోజులకు కూడు గురించి కనీస వేతనాల గురించి అడుగుతుంటే సమస్య పరిష్కరించకపోవడం సరైంది కాదన్నారు మహిళా సాధికరిత చెప్పుకోవడం కాదు చేతల్లో చూపించాలన్నారు ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు హసీనా గారు మాట్లాడుతూ ఇప్పటికైనా అంగన్వాడి పట్ల నిర్లక్ష్యాన్ని విడిచి అంగన్వాడి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరంపరచగలరు లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జి విజయలక్ష్మి నాగరత్నం దుర్గ సిఐటియు మండల కార్యదర్శి ఇంజెటి శ్రీనివాస్ అంగన్వాడీ కార్మికులు బజార్ జట్టు కార్మికులు రైస్ మిల్ కార్మికులు పాల్గొన్నారు.

# పోలింగు స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలనువెంటనే ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**భీమవరం, జనవరి 20 (శ్రీచక్ర) :**

పోలింగు స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను నెలాఖరులోపుగా పూర్తి చెయ్యాలి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం భీమవరం మండలం తుందుర్రు సచివాలయం, పట్టణంలో చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాల పోలింగు స్టేషన్లను సంబంధిత అధికార్లుతో జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలింగు స్టేషన్లు వెళ్లడానికి రావడానికి వేరు, వేరు ద్వారాలు గాని, ఒకటే పెద్ద ద్వారం ఉంటే పార్టిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు.అలాగే మహిళలకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్స్ ఉండాలని, ఒకే టాయిలెట్ ఉంటే పురుషులకు తాత్కాలిక టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. దివ్యాంగులకు వీలుగా ర్యాంపును సిద్ధం చేయాలన్నారు. లైటింగు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అవసరమైన చోట హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సరిపడేంత ఫర్నిచరు కూడా ఉండాలని తెలిపారు.పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగు స్టేషన్ల నందు వసతులు ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలని, పట్టణ ప్రాంతాల్లోనే కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి సెంటర్లను, వ్యవసాయ, అసోసియేష హాల్స్ ను మున్సిపల్ కమిషనర్లు సిద్ధం చేయాలన్నారు.పోలింగు స్టేషన్లు మార్పుల అవసరాన్ని పరిశీలించి, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీనివాసులు రాజు, తహాశీల్దారు వై రవికుమార్, మున్సిపల్ కమిషనరు యం శ్యామల, బిఎల్వోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వత్తిడితో కాకుండా మక్కువతో కూడిన విద్యే మోడరన్ ప్రత్యేకత





- మోడరన్ అధినేత లయిన్ జి.వి రావు
- జోష్ నింపిన మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవం
- చూపర్లను ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**రామచంద్రపురం, జనవరి 20 (శ్రీచక్ర) :**

తమ విద్యాసంస్థల్లో విద్య అభ్యశించే ప్రతీ విద్యార్థి ఒత్తిడితో కాకుండా మక్కువతో ఇష్టపడేలా విద్య అభ్యశించే విధంగా గత 46 సంవత్సరాలగా కొనసాగుతున్న మోడరన్ విద్యాసంస్థలు ఒక ప్రత్యేకతను సంపాదించిన ఘనత దక్కించుకుంటూ ముందుకు కొనసాగుతోందని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం స్థానిక హైస్కూలు నందు వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మక కళలను వెలికి తీసి వారిని అనేక రంగాలలో ముందు వరుసలో నిలపడానికి దోహద పడే స్కూల్ వార్షికోత్సవాలను ప్రతీ విద్యా సంవత్సరం క్రమం తప్పకుండ నిర్వహించటం సంప్రదాయంగా భావించే మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవం పలువురు ఆహూతుల మధ్య జోష్ ఫుల్ గా జరిగింది.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు విద్యార్థులను, కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన విద్యను కాకుండా మక్కువతో కూడిన విద్యను గత 46 విద్యా సంవత్సరాలుగా అందజేస్తున్నామని, మోడరన్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించి అనేక రంగాల్లో వేలాది మంది విద్యార్థులు స్థిరపడటం తనకు, మోడరన్ సిబ్బందికి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థులను ఏదో కళ అంతర్లీనంగా ఉంటుందని, అటువంటి ప్రావీణ్యాన్ని గుర్తించి విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలవడానికి ఇటువంటి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అబ్బురపరిచాయి.విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో తళుక్కున మెరిసారు ఇటీవలే ఎస్. ఐ పోస్ట్ సాధించిన మోడరన్ విద్యాసంస్థల పూర్వవిద్యార్థులు ఎం. సత్య, కె. సూర్య వంశీ ఈ కార్యక్రమనికి ఇన్స్పైరింగ్ జేమ్స్ గా విచ్చేసి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు.పాఠశాల హెడ్ మాస్టర్ ముత్యాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్. పి.వెంకటేశ్వర్లు, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాంచౌదరి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్,హైస్కూల్ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టం అంటే ఏమిటో తెలిసిన వాడిని...





- ప్రజలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..
- రెండో విడత 3 వేల 848 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అప్పగింత.
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, జనవరి 20 (శ్రీచక్ర) :**

భీమవరం నియోజవర్గ ప్రజల కోసం నేనున్నాను, కష్టం అంటే ఏమిటో తెలిసిన వాడిని, ప్రజలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో, నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమవరం నియోజకవర్గంలో ప్రజలకు తన వల్ల మేలు జరగాలనే సంకల్పంతోనే పనిచేశానని ,పని చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో నిర్మించిన టిడ్కో గృహాలకు సంబంధించి రెండో విడత గా 3 వేల 848 గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి విడతగా 2 వేల గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని, రెండో విడతగా 3 వేల 848 గృహాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. అయితే ఇప్పుడు పంపిణీ చేసే గృహాలకు సంబంధించి వెయ్యి గృహాలకు పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరిగాయని, మిగిలిన వాటికి ఫినిషింగ్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ పనులు కూడా నెల రోజుల్లో గానే పూర్తవుతాయని తెలిపారు. అయితే వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయితే ఈ గృహాలను పంపిణీ చేయడానికి అవకాశం ఉండకపోవచ్చు అని, అలాగని పని పూర్తయిన గృహాలను పంపిణీ చేయకుండా ఉండటం వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడతారని, అంతేకాకుండా గృహప్రవేశాలకు ఏప్రిల్ నుండి దాదాపుగా ఐదారు నెలలపాటు సుముహూర్తాలు లేవని అన్నారు. అందుకే ముందుగానే గృహాలను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇందుకోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ గృహాల నిర్మాణానికి తాను మొదటిసారి 2004 నుండి 2009 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో 82 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందన్నారు. 2009లో తనకు టికెట్ రాకపోవడం, 2014లో పార్టీ అధికారంలో లేకపోవడంతో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు సెంటు గాని సెంటున్నర గాని స్థలం ఇవ్వకుండా వ్యక్తిగత గృహాలు నిర్మించకుండా టిడ్కో గృహాలను నిర్మించిందని అన్నారు. అయితే ఈ గృహాలు పేరుతో చంద్రబాబు పెద్ద ఎత్తున కుంభకోణం చేశారని రాష్ట్రంలోనే మొదటిసారిగా తాను పూర్తి లెక్కలతో పాంప్లెట్ కూడా వేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 300 అడుగుల గృహాలను ఉచితంగా అందించడంతోపాటుగా మిగిలిన 365, 430 గృహాలకు సంబంధించి డిపాజిట్ సొమ్ములో కూడా 50 శాతం రాయితీతో అప్పగించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రెండో విడతగా పంపిణీ చేసిన గృహాలలో 300 అడుగుల గృహాలు 960, 365 అడుగుల గృహాలు 1600, 430 అడుగుల గృహాలు 965 ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 8 వేల 352 గృహాలకు గాను ఇప్పటివరకు రెండు విడతలలో 5 వేల, 800 గృహాలను లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందని అన్నారు. టిడ్కో గృహాల సముదానికి పుష్కలంగా మంచినీరు కూడా సరఫరా జరుగుతుందన్నారు.

# రామచంద్రపురం నుండి రా కదలి రా సభకు భారీగా కదిలిన జన సందోహం

- రామచంద్రపురం రూరల్‌లో జెండా ఊపి వాహనాలు తరలించిన :డా.చప్పిడి





**రామచంద్రపురం, జనవరి 20 (శ్రీచక్ర) :**

మండపేటలో జరగనున్న రా కదిలి రా చంద్రబాబు సభకు రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామచంద్రపురం రూరల్ మండలం నుండి కార్లు ఆటోలు మోటారు బైక్ లపై బారీగా తరలివెళ్ళారు .దీంతో చప్పిడి ముందు గా తెలుగు దేశం ,జనసేన పార్టీల జెండాలను ఊపి స్వగతం పలికి ప్రారభించారు.దీంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన రా కదలి రా భారీ బహిరంగ సభ అమలాపురం పార్లమెంట్ మండపేట నియోజకవర్గ మండపేటలో జరుగనున్న సందర్బంగా ఈ కార్యక్రమానికి భారీగా జనం తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్బంగా రామచంద్రపురం రూరల్ మండల పరిశీలకులుగా నియమించబడ్డ డా. చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన పార్టీల ప్రభంజనం త్వరలో రాబోతోంది అని రాష్ట్రావ్యాప్తంగా చంద్రబాబు చేపట్టిన రా కదలి రా సభలకు ప్రజలు ఎక్కడికక్కడ బ్రహ్మరదం పడుతున్నారని వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీ నామ రూపాలు లేకుండా పోవడం ఖాయం అని అన్నారు. అలాగే మండపేటలో జరిగే బహిరంగ సభకు అమలాపురం పార్లమెంట్ అన్ని నియోజకవర్గాలనుండి ప్రజలు తరలి వస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పితాని వీరభద్రరావు క్లస్టర్ ఇంచార్జ్ లు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన కాజులూరు విద్యార్థినిలు





- పలువురు ప్రముఖులు అభినందనలు

**కాజులూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు నుండి ముగ్గురు విద్యార్థినిలు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారు .ఈమేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి స్థానిక విలేఖరులకు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ కు ఎంపికైన ముగ్గురు విద్యార్థినిలు గుండ్రాజు శివ జాహ్నవి, గీసాల తేజ శ్రీ రమ్య మరియు మోకన ప్రవల్లిక లకు ప్రతీ సంవత్సరం 12 వేవ రూపాయలు చొప్పున నగదును కేంద్రప్రభుత్వం ప్లస్ 2 వరకూ నాలుగు సంవత్సరాలు పాటు అందిస్తుందని తెలిపారు. ఈ విద్యార్థిని లు స్కాలర్ షిప్ కు ఎంపికవ్వడానికి తర్ఫీదును ఇచ్చిన ఉపాధ్యాయులు చింతా నారాయణ మూర్తి, బుజ్జిబాబు, నరిగిరి సుబ్రహ్మణ్యం, దుర్గావఝ్జల శివప్రసాద్, షేక్ వల్లీ బాషా, గుత్తుల విజయలక్ష్మి, యర్రంశెట్టి సుజాత, సుధారసం రాజేశ్వరి, సంగాని తులసి లను మరియు స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థిని లను జడ్ పి టి సి వనుం సుబ్బారావు, ఎమ్ పి పి మాతా భారతీ మురళీ గ్రామ ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు పాఠశాల తల్లితండ్రుల కమిటీ చైర్మన్ కోన రాధా కృష్ణ ఎమ్ ఈ ఓ 1 వివేకానంద ఎమ్ ఈ ఓ 2 జాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఫస్ట్ అసిస్టెంట్ శామ్యూల్ బెన్ హర్, స్టాఫ్ సెక్రెటరీ హరినాథ్ సీనియర్ ఉపాధ్యాయులు కే.వి.వి సత్యనారాయణ, పి ఎన్. వి. సత్యనారాయణ తదితరులు ఈసందర్భంగా అభినందించారు.

# సంఘం హౌసింగ్ ఏఈకి మెమో జారీ చేసిన హౌసింగ్ డీఈ

- స్పందన అర్జీకి సమాచారం ఇవ్వని ఏఈ పై ఆగ్రహించిన డిఈ

**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 20 (శ్రీచక్ర) :**



డిసెంబర్ రెండోవ తేదీన సంఘం మండలంలో జగనన్న కాలనీలకు సంబంధించి మెటీరియల్ పక్కదో పట్టిందని స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారి పీడీకి హౌసింగ్ లబ్ధిదారులు ఫిర్యాదు చేయడం జరిగింది. అధికారి స్పందించి ఆత్మకూరు డివిజనల్ అధికారి అయినా. డి ఈ నివేదిక తయారు చేసే పంపించాలని ఆదేశించినట్లు సమాచారం తెలిసింది. దీంతో రంగంలోకి దిగిన హౌసింగ్ శాఖ డిఈ అనేక సార్లు ఏఈని వివ రాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఏ ఏ ఎందుకు సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన డి ఈ సంఘం మండలం ఈకి మెమో ఇచ్చినట్లు సమాచారం తెలిసింది. ఇకనైనా అధికారులు స్పందించి స్పందన అర్జీని పరిష్కరించాలని స్థానిక లబ్ధిదారులంతా కోరుతున్నారు.

# ఎమ్మెల్యే విజయీభవయాత్రను విజయవంతం చేయండి



**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 20 (శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ప్రతి మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పాలనను మరోమారు ప్రజలందరికి గుర్తు చేసేందుకు, అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలను నిర్వహించేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలో పట్టణ వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్ర ఈ నెల 23న ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో చేపట్టనున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు నరసాపుం, మధ్యాహ్నం 12 గంటలకు శాంతినగరం, మధ్యాహ్నం 3.30 గంటలకు వెంకట్రావుపల్లి, సాయంత్రం 6 గంటలకు జాలయ్యనగరం, సాయంత్రం 7 గంటలకు ముస్తాపురంలలో కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దద్దాలకు శుభాకాంక్షలు తెలిపిన గుంటక, దారపనేని

**కనిగిరి, జనవరి 20 (శ్రీచక్ర) :**



ప్రకాశం జిల్లా కనిగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జగ వైసీపీ అధిష్టానం డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను తాజాగా ప్రకటించిన నేపథ్యంలో జెడ్పిటిసి జిల్లా సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల, గుంటక, దారపనేని ప్రకాశం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. దద్దాలా నారాయణ యాదవ్ కు కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా అధిష్టానం నియామకం చేయడం శుభ పరిణామం అని ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో, ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనారిటీ, సామాజిక వర్గ అండదండలతో , బడుగు బలహీన వర్గాలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో, కనిగిరి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో దద్దాల గెలుపు ఖాయం అని బాలినేని పేర్కొన్నారు.

# సాగర్ మిత్ర కాంట్రాక్టు పద్ధతిపై నియమించు పోస్టులకు ఇంటర్వ్యూ ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

**ఒంగోలు, జనవరి 20(శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లాలోని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించు సాగర్ మిత్ర పోస్టులకు ఇంటర్ నిమిత్తం తేది 27.01.2024 ఉదయం 10 గంటలకు వెలుగు, కార్యాలయం ట్రైనింగ్ హాల్ భాగ్యనగర్ కాలనీ 4 వ లైన్ ఒంగోలు నందు ,సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు హాజరు కావలసినదిగా కోరడమైనది. హాజరుకానియెడల సాగర్ మిత్ర పోస్టులకు సుముఖత లేనట్లుగా భావించబడును. ప్రకాశం జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రకటనలో తెలియజేశారు.

# గౌతముడి సంకల్పం...విక్రముడి ఆశయం

- నాలుగు మండలాల ప్రజలకు ఉపయోగం
- రామస్వామిపల్లి-నల్లగొండ్ల రోడ్డు, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి శంఖుస్థాపన

**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 20 (శ్రీచక్ర) :**

ఆ గ్రామాలకు బొగ్గేరుపై కాజ్ వే, శాశ్వత రోడ్డు నిర్మాణం మొన్నటి వరకు కల.... దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సంకల్పంతో నిన్నటి వరకు సాగింది. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశయ సాధనతో నేడు అది సాకారమైంది. ఆయా గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా కలలు కన్న కాజ్ వే, రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం శంఖుస్థాపన చేయనుండడంతో వారు ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. 52 సంవత్సరాల ఆత్మకూరు నియోజకవర్గ చరిత్రలో 17 సార్లు ఎన్నికలు జరిగినప్పటికి ప్రతి సారి ఆయా గ్రామాల ప్రజల కోరిక తమ గ్రామాలకు రోడ్డు నిర్మాణం. తమ గ్రామాల నడుమ బొగ్గేరు ఉండడంతో ఊరికి వెళ్లి రావాలంటే పడే వర్ణణాతీతమని, పరిష్కరించాలని ప్రజాప్రతినిధులందరి దృష్టికి తీసుకొచ్చారు. 2019లో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తమ గ్రామ సమస్యలను ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి అయిన గౌతమ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో గ్రామస్తుల సమస్య తీవ్రతను గురించి పూర్తి వివరాలు సేకరించారు. నాలుగు మండలాల్లోని 40 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే ఈ రోడ్డు నిర్మాణం చేపడితే ప్రజలతో పాటు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గ్రహించి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి కార్యాచరణకు సైతం పూనుకున్నారు. 2021లో ఆయన హఠాన్మరణం చెందడంతో ఆయన స్థానంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన విక్రమ్ రెడ్డి అన్న గౌతమ్ రెడ్డి ఆ గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామిని నెరవేర్చే లక్ష్యంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆ గ్రామాల ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ రోడ్డు విషయమై ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను వివరించి బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి, రోడ్డు నిర్మాణానికి రూ.9.33 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఆత్మకూరు మండలం రామస్వామిపల్లి నుండి వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు నాలుగు మండలాలను కలుపుతూ రూ.9.33 కోట్ల వ్యయంతో రామస్వామపల్లి-నల్లగొండ్ల రోడ్ల నిర్మాణానికి, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి నిధులు మంజూరై టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పీయంజీఎస్ వై మూడో దశలో భాగంగా ఆత్మకూరు మండలం రామస్వామపల్లి నుండి బంట్లపల్లి మీదుగా మర్రిపాడు మండలం ఖాన్ సాహెబ్ పేట, డీసీపల్లి, ఆత్మకూరు మండలం వెన్నవాడ, గండ్లవీడు, వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు తారు, సిమెంటు రోడ్లన నిర్మాణం చేపట్టనున్నారు. అందులో భాగంగానే వెన్నవాడ-గండ్లవీడు మధ్యన బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణంతో పాటు రెండు కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మాణం కూడా చేపట్టనున్నారు. రామస్వామిపల్లి నుంచి డీసీపల్లి వరకు 7 కిలోమీటర్లు, గండ్లవీడు నుండి నల్లగొండ్ల వరకు 3 కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఆదివారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేతుల మీదుగా గండ్లవీడు గ్రామంలో శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గండ్లవేడు వద్ద ఎమ్మెల్యే మేకపాటి ఆవిష్కరించనున్న పైలాన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అంతేకాక కార్యక్రమానికి హాజరయ్యే నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధి ఆశయానికి ప్రణాళికతో కూడిన కార్యాచరణ తోడైతే ఫలితాలు ప్రజల కోరికలు సిద్ధించే విధంగా వస్తాయని, అది మా మేకపాటి విక్రమ్ రెడ్డితో సాధ్యమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు మేకపాటి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.



# కేంద్ర, రాష్ట్రలలో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది-మాజీ ఎంపీ చింతామొహన్

**గూడూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దుగ్గరాజపట్నం పోర్టు మంజూరు చేసిందని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పోర్టును రానివ్వకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశాయని మాజీ ఎంపీ చింతామోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలో అశోక్ నగర్ ప్రాంతంలో స్థానిక నాయకులతో ఆయన కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చింతా మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ దుగరాజపట్నం పోర్టు మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పోర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 130 స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కుమార్తె నినా, పార్టీ జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి, నాయకులు పూల చంద్రశేఖర్, వేమయ్య, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# కోటలో అంగన్వాడీల రాస్తారోకోతో బస్సులు నిలిపివేత



**కోట, జనవరి 20 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని స్థానిక అంగన్వాడి ఉద్యోగస్తులు కలిసి రాస్తారోకోను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు వద్ద కొద్దిసేపు వరకు బస్సుల రాకపోకలను నిలిపివేయడం జరిగింది. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని కాసేపు వారితో మాట్లాడడంతో రాస్తారోకోను విరమించుకున్నారు. అనంతరం అంగన్వాడి తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పద్మ లీలమ్మ,తిరుపతి జిల్లా సిఐటియు నాయకులు మునిరాజా మాట్లాడుతూ గత 40 రోజుల నుండి అంగనవాడి ఉద్యోగస్తులు తమ డిమాండ్లపై నిరసనలను చేపట్టితే కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. అంగన్వాడీలు అడిగిన డిమాండ్లు అన్నీ న్యాయబద్ధంగా ఉన్నాయని గుర్తు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట, వాకాడు,చిట్టమూరు మండలాల అంగన్వాడీ ఉద్యోగస్తులు,కార్యకర్తలు, వర్కర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల రాస్తారోకో

- మద్దతు తెలిపిన తెలుగు మహిళ నాయకులు



**గూడూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద రాస్తారోకో చేపట్టారు. తమ డిమాండ్ల పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు సంఘీభావం ప్రకటించారు. అంగన్ వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు పట్టణంలో అంగన్వాడీ ల నిరసన కార్యక్రమం చేపట్టారు. పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ అంగన్వాడీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. తమ డిమాండ్ల పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నాయకురాలు మట్టం శ్రావణి,లీలావతి తదితరులు మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడిల సమస్యలను పరిష్కరిస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మట్టం శ్రావణి, శ్రీదేవి , వెంకటేష్, జోగి శివకుమార్, ప్రభాకర్, బీ వీ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ



**కోట, జనవరి 20 (శ్రీచక్ర) :**

కోట మండలం సిద్ధవరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు.గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు స్థానిక ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దువ్వూరు.ధ్రువకూమార్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు,బీజేపీ నాయకులు కోటిరెడ్డి, నిరంజన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతకు చెందిన కరపత్రాలను గోడపత్రిక బ్యానర్‌లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

- తాగి వాహనాలు నడపడం నేరం-ట్రాఫిక్ నియమాలు పాటించండి: జిల్లా కలెక్టర్

**తిరుపతి, జనవరి 20 (శ్రీచక్ర) :**

తాగి వాహనాలు నడపరాదని అది వారి ప్రాణానికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అది వారి ప్రాణాలకు రక్షణగా ఉంటుందని అన్నారు. ఈ నెల జనవరి 20 నుండి ఫిబ్రవరి19 వరకు 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2024 నేపథ్యంలో శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు రహదారి భద్రత పై కరపత్రాలు, గోడపత్రిక, బ్యానర్ లను కలెక్టర్ గారు డిటిసి గా పదోన్నతి పొందిన సీతారామి రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ రెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగి వాహనాలు నడపరాదని అది



వారి ప్రాణానికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అది వారి ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని, రహదారి ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి సకాలంలో తరలించి వారి ప్రాణాలను కాపాడాలని, ఇందులో భయపడాల్సిన పని లేదని తెలిపారు.

## గూడూరు నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి మేరీగా మురళీధర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం-నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

**గూడూరు, జనవరి 20 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా మేరిగా మురళీధర్ ను అధిష్టానం నియమించిందని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి మేరిగా మురళీధర్ అని, ఆయన్ని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీలో కష్టానికి తగ్గ ప్రతిఫలం కచ్చితంగా ఉంటుందని, కష్టపడిన కార్యకర్తలని అధిష్టానం గుర్తిస్తుందని, అందుకు నిదర్శనమే నేడు మేరిగా మురళీధర్ ను గూడూరు అభ్యర్థిగా నియమించడం జరిగిందని తెలిపారు. మేరీగా మురళీధర్ ను వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఇంకా బలమైన అభ్యర్థిని నియమించాలన్నా ఆలోచనలో పడిందని, ఇప్పుడు ఆ పార్టీ అభ్యర్థిని వెతికే పనిలో ఉందని, ఎటువంటి అభ్యర్థి ని తెలుగుదేశం పార్టీ నిలిపిన గెలుపు వైయస్ఆర్సీపీ దేనని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు రాబోయే రెండున్నర నెలలు కష్టపడి పనిచేసి గూడూరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుక ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరీగా మురళీధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే రెండు



పెద్ద కుటుంబాల అండదండలతో మరియు నియోజకవర్గ నాయకులు కార్యకర్తల సహకారంతో నన్ను అనేక సర్వేలో ముందుంచి గూడూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ఎన్నుకునే విధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ పెట్టినప్పుడు నుంచి క్రమశిక్షణతో పార్టీలో ఎటువంటి బాధ్యత ఇచ్చిన నిర్వర్తించడమే నా పనిగా పెట్టుకొని స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యేందుకు దోహదపడ్డారని దానికి తోడు ప్రభుత్వ విప్ పదవి కూడా ఇవ్వడం జరిగిందని అన్నింటికీ మించి గూడూరు నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం నిరంతరం కష్టపడి అందరితో సమన్వయంతో పనిచేసి గూడూరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలస్తానని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నేదురుమల్లి భక్తవత్సల రెడ్డి సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి పోనక దేవసేనమ్మ నాసిన నాగులు బొమ్మిడి శ్రీనివాసులు మీరా రెడ్డి బాబు రెడ్డి బత్తిన విజయ్ కుమార్ ఎంపీపీ గురవయ్య ఉప ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి కొండూరు సునీల్ రెడ్డి కొడవలూరు ధనంజయ రెడ్డి వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయోధ్యపై అపశకునాలకు తావులేదు

రామో విగ్రహవాన్ ధర్మః..అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు రామచంద్రుడు...రామయణం మొత్తం ధర్మపాలన, ధర్మబద్ధత గురించే చెబుతుంది. మనిషి నడవడిక మొదలు..ఎవరు ఎలా నడచుకోవాలో చెబుతుంది. రామయణం రాసిన వాల్మీకి మహర్షి నిజంగా గొప్పవాడు. రాముడు నడయాడిన అయోధ్య ఇప్పుడు పావన అయోధ్యగా మారుతోంది. ముష్కరుల దాడిలో భారీతీయ హైదంవాన్ని దెబ్బతీసినా.. శతాబ్దాలుగా చేస్తున్న పోరాటలకు చరమగీతం పడింది. జగదానంద కారకా..జయ జానకి ప్రాణ నాయక ..శుభ స్వాగతం..ప్రియా పరిపాలక మంగళకరం నీరాక..మా జీవనమే పావనమవుగాక..అంటూ భక్తకోటి ఆశ్రీరాముడ్ని తలచుకుని పాడుతోంది. భవ్యరామమందిరంలో మన రామయ్య కొలువయ్యేనాటికి ఎన్నో అద్భుతాలు సాత్కారించబోతున్నాయి. ఆ అద్భుత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరి ఘనతా ఉంది. అది ఓ ఆలయానికి సంబంధించిన గట్టం కాదు. మన తరతరాల సంస్కృతికి, వారసత్వ సంపదకు చిహ్నం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. మనమంతా వెలుగుదివ్వెల్లా ముందుకు సాగాల్సిన సమయమిది.

అయోధ్యలో భవ్యమందిర నిర్మాణం జరిగింది. 22న మనమంతా ఎదురు చూస్తున్న మహాక్రతువు ప్రారంభం కానుంది. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకుని సగర్వంగా ఆచరించే శుభ ఘడియగా దీనిని భావించాలి. ఇక్కడ తర్కాలకు, విమర్శలకు తావు లేదు. అయోధ్య ముహూర్తం సరైనదా కాదా అన్న వివాదాలకు సమయం కాదిది. ఎవరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారన్న రాజకీయాలకు వేదిక కాదు. భారీతీయులు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైందవులంతా ఒక్కటై పిక్కటిల్లేలా రాముడికి వందనం చేయాల్సిన సమయమిది. ధర్మాన్ని కాపాడుతామని ప్రతిన చేయాల్సి సమయమిది. ఇక్కడ పండిత విమర్వలకు, రాజకీయ కుసంస్కా రాలకు ఆస్కారం లేదు. శతాబ్దాల కింద ముష్కరుల దాడిలో ధ్వంసమైన హైందవాన్ని పునరుద్ధరించుకునే సమయం మాత్రమే. దీనికి మీనమేషాలు లెక్కించాల్సిన అవసరం లేదు. నిత్యం మనమంతా ఉదయం కోసం ఎదురు చూస్తాం. ఎదురు చూడాలి. ఈరోజుకంటే రేపు గొప్పది... ఎదురు చూడటంలో నమ్మకం ఉంది. ఆశ ఉంది. మనోబలం ఉంది. శ్రద్ధ ఉంది. ఇష్టం ఉంది. అపారమైన ప్రేమ ఉంది. బతకాలన్న కోరిక మెండుగా ఉంది. వసంతం కోసం కోయిల, కోయిల కోసం వసంతం ఎదురు చూస్తాయి. ఎంతో కష్టపడి తాను పోగుచేసిన తేనెను, మనిషి కోసం తేనెటీగ త్యాగం చేస్తుంది. ఆ సహజత్వంలో అపారమైన ప్రకృతి ప్రేమ ఉంది. కారణజన్ములను కన్న తల్లులు కూడా తొమ్మిది నెలలు తమ గర్భంలో మోసి వారి రాకకోసం ఎదురుచూస్తారు. ఈ 'రోజు' వెళ్లిపోతుంది. 'రేపు' చిరునవ్వులతో మనముందు సాక్షాత్కరిస్తుంది. కొత్త ఆశలు రెక్కలు తొడుక్కుని వస్తాయి. కొత్త చిగుళ్లతో చెట్లు ముస్తాబవుతాయి. కొత్త సూర్యుడు బంగారు పూలరథంమీద వస్తాడు. భవిష్యత్తులో జరగబోయే అద్భుతాల కోసం మనమంతా విధిగా ఎదురుచూడాలి. ఎందుకంటే రామాయణంలో గుహుడు ఎదురుచూశాడు. శబరి అలాగే ఎదురుచూసింది. కౌసల్య ఎదురు చూసింది. దశరథుడు ఎదురుచూశాడు. అయోధ్య ఎదురుచూసింది కూడా శ్రీరాముడి జననం కోసం. అలాగే ఇప్పుడంతా ప్రపంచమంతా అయోధ్య రాముడి ఆలయం కోసం ఎదురు చూస్తోంది. శతాబ్దాల స్వప్నం సాకారం అయ్యే ఘడియలు సమీపిస్తున్నాయి. ప్రపంచంలోని ప్రముఖులంతా హాజరుకాబోతున్న ఈ మహా సంబురం వేళ అయోధ్య సరికొత్తగా తనను తాను ఆవిష్కరించుకుంటోంది. విశ్వ ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతున్న అయోధ్యలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక పరిమళాలతో విరాజిల్లబోతోంది. లక్షలమంది హాజరయ్యే భవ్య రామమందిర మహా సంరంభ వేడుకకు నభూతో నభవిష్యత్ అన్నరీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ మహాత్కార్యంలో తామూ భాగస్వాములయ్యేందుకు భక్తజనం ఉవ్విళ్లూరుతోంది.

22న రామ్‌లల్లా విగ్రహా ప్రతిష్టాపన..భవ్య కార్యక్రమానికి దివ్య ముహూర్తం నిర్ణయమైంది. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల శుభ ముహుర్తాన విగ్రహా ప్రతిష్టాపన జరగనుంది. అంటే శతాబ్దాల యావత్ హిందువుల కల 84 సెకన్లలో పరిపూర్ణమవుతుంది. మేషలగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగ నుంది. ఆ పవిత్ర సమయంలో గురు ఉచ్ఛస్థితి ఉండవల్ల రాజయోగం కలుగుతుంది. సాధారంగా 5 గ్రహాలు అనుకూలంగా ఉంటే అది అత్యంత శుభముహుర్తంగా పరిగణిస్తారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సమయంలో ఆరు గ్రహాలు అనుకూలంగా ఉండడం మరో విశేషం. భూకంపాలు..సునామీ..ఎలాంటి ప్రళయాలు వచ్చినా సరే..అయోధ్య రీవీ ఇసుమంత కూడా చెక్కు చెదరకుండా అయోధ్య భవ్య రామమందిరం నిర్మాణం సాగింది. ఈ అర్కిటెక్చర్‌ను చూసి ప్రపంచం అబ్బురపడుతోంది. ఇక కొందరిలో మరో శంక కలుగుతోంది. దీనిపైనా రాజకీయాలు నడుస్తున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన జరుగకుండానే...పూజలు చేయకుండానే అక్షతలు ఎలా వచ్చాయి అని చాలా మందికి సందేహం కలిగింది. చాలామంది ఇదే వారి సందేహమని అన్నారు. మనకు పంపిణీ చేస్తున్న అక్షింతలు విగ్రహ పూజకి సంబంధించినవి కావు. వాటిని అక్కడి పురోహితులు విజయ 'అక్షతలు'అని వర్ణించారు.

## కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి



**కోట, జనవరి 20 (శ్రీచక్ర) :**

వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి. ప్రసన్నకుమార్ రెడ్డి శనివారం బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.నెల్లూరుజిల్లా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి శ్రీ నారికేళ్ళ సహిత రసలింగేశ్వర పాదరసం మహా రుద్రాభిషేకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పాదరస శివలింగానికి అభిషేకం జరిగితే శివ పార్వతులిద్దరికీ అభిషేకం జరిగినంత పుణ్యఫలం దక్కుతుందని పీఠాధిపతులు పేర్కొన్నారు.ఈ బృహత్తర కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులను నాయకులు,కార్యకర్తలను ప్రత్యేకంగా ఆహ్వానించారు.శ్రీ నారికేళ్ళ సహిత రసలింగేశ్వర పాదరసం రుద్రాభిషేకం కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ లతో కలిసి కోట మండలానికి చెందిన వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


## కష్టపడే సమయం ఆసన్నమైంది : వెందోటి



**బాలాయపల్లి, జనవరి 20 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుంచి నాయకులు వరకు కష్టపడే సమయం ఆసన్న మవుతుంది మండల కన్వీనర్ వెందోటి. కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలతో కలిసి అధికారంలోకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన ప్పటి నుంచి విడుదల చేసిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయం దగ్గర పడుతుంది ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ వారిని తాము గుర్తుపెట్టుకుంటామని తెలిపారు. ఇప్పటివరకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చేయడం జరిగిం దన్నారు. మండలంలోని ప్రతి పల్లెకు రోడ్డు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత నేదురుమల్లి కుటుంబం ఉందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డి వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే రాజ్యలక్ష్మి తనయుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని వెంకటగిరి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఎప్పటినుంచి ఎన్నికలు పూర్తయ్యేంతవరకు అలుపెరగకుండా పనిచేయాలని కార్యకర్తలను నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం రామ్మూర్తి యాదవ్, బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పల్లంటి రాంబాబు నాయుడు వెందోటి.హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన గూడూరు ఆర్టీవో ఆదినారాయణ



**గూడూరు రూరల్, జనవరి 20 (శ్రీచక్ర) :**

సీతా రామిరెడ్డి కి ఉప రవాణా అధికారిగా పదోన్నతి జిల్లా రవాణా శాఖ అధికారి సీతా రామిరెడ్డికి ఉప రవాణా అధికారిగా పదోన్నతి పొంది విజయవాడ ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ నేపథ్యంలో వారు నేటి శనివారం జిల్లా రవాణా అధికారి తిరుపతి బాధ్యతలను గూడూరు ఆర్టిఓ ఆదినారాయణ రెడ్డి కి అప్పగించి విధుల నుండి విడుదల అయ్యారు. ఆది నారాయణ రెడ్డి గూడూరు ఆర్టిఓ బాధ్యతలతో పాటు జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలో కొనసాగనున్నారు.



# విజయ్ సరసన తృప్తి దిమ్రి ?

లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంట్టంల్గ÷నర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్ పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి నిజంగానే శ్రీలీలా తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె స్థానంలో యానిమల్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా నటించిన బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి తో పాటూ 'సప్త సాగరాలు దాటి' హీరోయిన్ రుక్మిణి వసంత్ లను మూవీ టీం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యానిమల్ మూవీలో కనిపించింది కాసేపే ఆయన తన గ్లామర్ ట్రీట్ తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంది తృప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో నేషనల్ క్రష్ గా మారిన ఈ ముద్దుగుమ్మని ఇప్పుడు హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమెతో పాటు 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన న్యాచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ను కూడా మరో ఆప్షన్ గా పెట్టుకున్నారట. మరి ఈ ఇద్దరిలో విజయ్ దేవరకొండ సరసన ఎవరు నటిస్తారనేది త్వరలోనే తెలియనుంది. కాగా మార్చిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ పరశు రామ్ దర్శకత్వంలో నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' షూటింగ్ చివరి దశలో ఉంది. గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనా నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# అందాల ఆరబోతలో కృతిసనన్

హిందీ పరిశ్రమలో ఇప్పుడు అగ్ర నటీమణుల్లో వున్న కృతి సనన్ అందాల ఆరబోతలో ముందున్నది. తన అందచందాలతో కుర్రాకరును పిచ్చెక్కిస్తోంది. మొదటి సినిమా తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు పక్కన '1: నేనొక్కడినే' సినిమాలో కథానాయికగా నటించింది. కృతి సనన్ ఆ తరువాత మరొక్క తెలుగు సినిమా మాత్రమే చేసింది. తరువాత హిందీ పరిశ్రమకి వెళ్ళిపోయింది.గత సంవత్సరం కృతి సనన్ హిందీ సినిమాలు మూడు విడుదలయ్యాయి. అందులో అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన 'ఆల వైకుంఠపురంలో' సినిమాని హిందీలో 'షెహ జాద' అనే పేరు మీద రీమేక్ చేశారు. ఇందులో కార్తీక్ ఆర్యన్ కథానాయకుడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. తరువాత తెలుగు నటుడు ప్రభాస్ తో పాన్ ఇండియన్ సినిమాగా 'ఆదిపురుష్' లో సీతామాతగా కృతి సనన్ చేసింది. కానీ ఈ సినిమాకి వచ్చినన్ని విమర్శలు ఇంకే సినిమాకీ రాలేదేమో అనిపిస్తుంది. తరువాత 'గణపత్' అని ఇంకో సినిమా విడుదలైంది. టైగర్ ష్రాఫ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడితే, కృతి సనన్ కథానాయికగా నటించింది. ఇందులో లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ ఒక ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు. అయినా ఈ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికల బడింది. కానీ సంతోషకరమైన వార్త ఏంటంటే, గత సంవత్సరం జాతీయ అవార్డు అందుకున్న వాళ్లలో కృతి సనన్ కూడా వుంది. 'మిమి' సినిమాలో ఆమె చేసిన పాత్రకి గాను ఉత్తమ నటిగా కృతి సనన్ ఈ జాతీయ అవార్డు అందుకుంది. ఈ సంవత్సరం కృతి సనన్ సినిమా 'తెరి బాతొన్ మె ఐసా ఉజా జియా' వచ్చేనెల అంటే ఫిబ్రవరి 9న విడుదలవుతోంది. షాహిద్ కపూర్ కథానాయకుడు, ఇందులో కృతి సనన్ ఒక రోబోట్ గా కనిపించనుంది. ఈ సినిమా ట్రైలర్, పాటలు చూస్తే ఆమె రోబోట్ గా చేసింది అని అర్థం అవుతోంది. ఈ సినిమా ప్రచారాలు మొదలుపెట్టేసింది కృతి సనన్. ఆ సందర్భంగా తీసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. ఈ సినిమా అయినా విజయం సాధిస్తుందని, కృతి సనన్ ఈ సంవత్సరం విజయంతో మొదలు పెడుతుందని ఆమె అభిమానులు ఎదురు చూస్తున్నారు.

# దేవరతో పోటీ పడనున్న అక్షయ్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్కుమార్ , టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బడే మియాన్ చోటే మియాన్' .ఈ సినిమాకు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా కథనాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్తో పాటు రిలీజ్ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమాను రంజాన్ కానుకగా ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీనితో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేసింది. ఈ పోస్టర్లో అక్షయ్కుమార్, టైగర్ ష్రాఫ్ గన్స్ పట్టుకోని ఫూల్ యాక్షన్ మోడ్లో కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమా టీజర్ను రిపబ్లిక్ కానుకగా జనవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే మరోవైపు రంజాన్ కానుకగా టాలీవుడ్ నుంచి మరో పాన్ ఇండియా సినిమా రిలీజ్ కాబోతుంది. టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.






# నాని సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు పొందిన దిల్ రాజు

నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ జరుగుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ తమిళ నటుడు ఎస్ జె సూర్య విలన్ పాత్రలో కనపడతారు. డీవీవీ దానయ్య దీనికి నిర్మాత. శనివారంనాడు ఈ సినిమా గురించి ఒక ముఖ్యమైన వార్త ఈరోజు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్ నిర్మాణ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ 'సరిపోదా శనివారం' సినిమా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డిస్ట్రిబ్యూషన్ హక్కులు తీసుకున్నట్టుగా సామజిక మాధ్యమం వేదికగా ప్రకటించింది. శనివారం కావటంతో ఈ సినిమా టైటిల్ కూడా అలాగే ఉండటంతో ఈరోజు ఈ ప్రకటన రావటం ఆసక్తికరం. ఇలా సినిమా నిర్మాణంలో ఉండగానే థియేటర్ హక్కులు కొనుక్కోవటం పరిశ్రమలో ఒక చర్చగా నడుస్తోంది. ఈ సినిమా మీద ఇప్పటికే క్రేజ్ ఉన్నప్పటికీ, దిల్ రాజు ఇలా థియేటర్ హక్కులు తీసుకోవటంతో మరింత ఆసక్తికరం పెరిగింది అని అంటున్నారు. ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుంది అని కూడా తెలుస్తోంది.





Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**